ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -271 పేజీలు - 8 వెల - 03/- గురువారం 15 జనవరి 2026

# కోడి పందాల జోరు..

## పశ్చిమ గోదావరి జిల్లాలో ఏపీ డిప్యూటీ స్పీకర్ సహా పలు నేతల సందడి

### పందెం రాయుళ్లు, ప్రేక్షకులతో పలు జిల్లాల్లో కోలాహలం

**కోడి పందాలు వీక్షించేందుకు తెలంగాణ నుంచి వచ్చిన జనం**

విజయవాడ, **జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ లో సంక్రాంతి వేడుకల్లో కోడిపందాలదే ప్రధాన సందడని చెప్పడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు పలుచోట్ల ఏటా సంక్రాంతి పండుగకు కోడిపందాలు నిర్వహిస్తుంటారు. ఈ పందాలను చూడడానికి తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల నుంచి జనం వస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. ఈసారి పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్వహించిన కోడి పందాలలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావులతో పాటు హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పాల్గొని సందడి చేశారు. జిల్లాలోని కాళ్ల మండలం పెదఅమిరంలో జరిగిన ఈ పోటీలలో పాల్గొన్న నేతలు.. పందెం కోళ్లతో ఫొటోలకు ఫోజులిచ్చారు. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలో కోడి పందాలు భారీ ఎత్తున జరుగుతున్నాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, ప్రేక్షకులతో కోలాహలం నెలకొంది.





# పల్లె సీమలు కళకళలాడాలి

**భోగి వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు కుటుంబం**

**సంప్రదాయ ముగ్గుల పోటీలు..ఎడ్ల బండ్లపై ఊరేగింపు**

**స్థానిక చిన్నారులకు ఆటల పోటీలు..పాల్గొన్న దేవాన్ష్**

**గంగిరెద్దుల విన్యాసాలతో సందడిగా నారావారి పల్లె**

కుప్పం, **జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**
సంస్కృతి, సంప్రదాయలు చాటి చెప్పేలా నారావారిపల్లిలో భోగి పండగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబసమేతంగా పాల్గొంటున్నారు. వరుసగా రెండోరోజు తన స్వగ్రామం మిగతా 2లో...





పాఠకులకు ప్రకటనకర్తలు శ్రేయోభిలాషులకు
మకర సంక్రాంతి శుభాకాంక్షలు
నేడు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం 16-1-2026) సంచిక వెలువడదు .. (పునర్దర్శనం శనివారం )



# శబరిగిరులపై మకరజ్యోతి దర్శనం

### మార్మోగిన స్వామి శరణం నామస్మరణం

### పులకించిపోయిన అయ్యప్ప భక్తులు

తిరువనంతపురం, జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)
శబరిగిరులపై మకర జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణల మధ్య మకర జ్యోతిని అయ్యప్ప మాలధారణలో ఉన్న స్వాములు భక్తి తన్మయత్వంతో దర్శించుకున్నారు. జనవరి 14వ తేదీ మకర సంక్రాంతి సందర్భంగా సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల మధ్య మకర జ్యోతి దర్శనమిచ్చింది. అయితే ఈ సారి మకరవిలక్కు ఉత్సవాలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మిగతా 2లో...

# బీసీ రిజర్వేషన్లు ఖరారు

## 117 మున్సిపాలిటీల్లో 26 మున్సిపాలిటీలకు..

### ఆరు కార్పొరేషన్లలో మూడు కార్పొరేషన్లకు రిజర్వ్

హైదరాబాద్ **జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**
మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు సహా పట్టణ స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఈ రిజర్వేషన్లను ఖరారు చేయడానికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివద్ధి శాఖ 2011 జనాభా లెక్కలను తీసుకుంది. 123 యూఎల్‌బీలకు ఎన్నికలు జరగనుండగా 117 మున్సిపాలిటీలలో 26 మున్సిపాలిటీలు, ఆరు కార్పొరేషన్లలో మూడు మున్సిపల్ కార్పొరేషన్లు బీసీలకు రిజర్వ్ చేయబడ్డాయి. యూఎల్‌బీలలో వార్డులకు రిజర్వేషన్లను ఆ శాఖ బుధవారం ముగించింది. అయితే జనవరి చివరి వారంలో లేదా ఫిబ్రవరి మొదటి వారంలో మున్సి'పోల్స్' నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉంది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తును ప్రారంభించింది. కమిషన్ ఇప్పటికే ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది.




# అర్థరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

### రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ పాలన

**అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్, **జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)** సంక్రాంతి పండుగవేళ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు. 2లో...



# మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

### స్వయంగా పొంగలి వండిన ప్రధాన మోడీ




# కొనసాగుతున్న సరెండర్స్

### మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

### 29మంది మావోల లొంగుబాటు

రాయపూర్, **జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్ఎస్) నేత పొడియం బుధ్రాతో పాటు డీఏకేఎమ్ఎస్, మిగతా 2లో...




### మహిళా ఐఏఎస్‌పై అసభ్య కథనాలు

# టీవీ ఛానల్ జర్నలిస్టుల అరెస్ట్

హైదరాబాద్, **జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలో ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచేలా వార్తలు ప్రసారం చేసిన కేసులో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు దూకుడు పెంచారు. తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం తరపున సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు డిజిటల్ మీడియా, యూట్యూబ్ ఛానల్స్‌పై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి ఓ ఛానల్ ఇన్‌పుట్ ఎడిటర్‌తో పాటు ఇద్దరు రిపోర్టర్లను అరెస్ట్ చేశారు. కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్తుండగా ఇన్‌పుట్ ఎడిటర్‌ను అదుపులోకి తీసుకున్నారుమిగతా 2లో...



## మహిళా ఐఎఎస్‌పై అసభ్య కథనాలు

# టీవీ ఛానల్ జర్నలిస్టుల అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు. అలాగే.. మహిళా ఐఏఎస్‌ను కించపరిచే విధంగా 44 యూట్యూబ్ ఛానల్స్ కథనాలు ప్రసారం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఆయా యూట్యూబ్ ఛానళ్లపై చర్యలకు రంగం సిద్ధమైంది. ఛానల్స్ బాధ్యులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు సీసీఎస్ పోలీసుల




సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే పలువురిని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో పోలీసుల దూకుడుతో పలువురు యూట్యూబ్ ఛానల్స్ నిర్వాహకులు అజ్ఞాతంలో ఉన్నట్లు సమాచారం. కాగా.. సీఎం ఫొటో మార్ఫింగ్, మహిళా ఐఏఎస్‌పై అసభ్యకర కథనాలపై తెలంగాణ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు 8 మంది సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి.సజ్జనార్ పర్యవేక్షణలో ఈ బృందం పనిచేస్తోంది. దర్యాప్తు వేగంగా పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీఅయ్యాయి. మరోవైపు మహిళా అధికారిపై అసభ్యకర కథనాలను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క తీవ్రంగా ఖండించారు. అలాగే ఐఏఎస్, ఐపీఎస్ అసోసియేషన్లు కూడా ఈ వ్యవహారంపై సీరియస్ అయ్యాయి. ఇలాంటి వార్తలు అధికారుల మనోభావాలను దెబ్బతీస్తాయని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

## స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, **జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**



పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా పొంగల్ వండారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

# అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు. రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు.

అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమి నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు.జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.

# కొనసాగుతున్న సరెండర్స్

(మొదటి పేజీ తరువాయి)

జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. పొడియం బుధ్రాపై రూ.2 లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల పునరావాసం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది మావోయిస్టులు ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. నక్సలిజంను వీడి సామాన్య జనజీవనాన్ని అవలంబించాలని ఈ సందర్భంగా ఇతర మావోలకు ఆయన పిలుపునిచ్చారు. కొంతకాలంగా మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతుండటంతో గోగుండ ప్రాంతంలో (దర్భా డివిజన్) ఉద్యమ ప్రాబల్యం మరింతగా తగ్గిన్టటైంది. గోగుండలో సెక్యూరిటీ క్యాంపు ఏర్పాటుతో మావోయిస్టుల కార్యకలాపాలు చాలా వరకూ తగ్గిపోయాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా మావోయిస్టు మద్దతుదారుల నెట్‌వర్క్ బలహీనపడిందని, ఫలితంగా సరెండర్లు పెరిగాయని చెబుతున్నారు. జనవరి 8న దంతేవాడలో 63 మంది సరెండర్ కాగా అంతకుముందు రోజున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1500 మంది లొంగిపోయారు. ఈ ఏడాది మార్చ్ 31 నాటికి నక్సలిజంను రూపుమాపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.

# తమిళనాడులో 23న మోడీ పర్యటన

## అదేరోజు చెన్నైలో బహిరంగ సభకు ప్లాన్

చెన్నై, **జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్డీయే తరఫున ప్రచార సభలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 23న రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు ప్రధాని పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర నాయకులు తెలిపారు. అదే సమయంలో ముందుగా అనుకున్నట్లు సభను మదురైకి బదులుగా రాజధాని నగరం చెన్నైలో ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికలు

సమీపిస్తున్న తరుణంలో ఎన్డీయేలో చేరిన అన్నాడీఎంకే ప్రచారంలో అన్ని పార్టీల కంటే ముందంజలో ఉంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాష్ట్రంలో ఎన్డీయేని బలపరచటంపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మదురై నగరంలో ప్రధాని ప్రచార సభ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు నిర్ణయించారు. గత వారం బీజేపీ నేత నయినార్ నాగేంద్రన్ మదురై ప్రచార సభకు అనువైన ప్రాంతాలను కూడా పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఉన్నట్టుండి ప్రధాని మోదీ సభను రాజధాని నగరం చెన్నైలో నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్ర నాయకులు తీసుకున్న ఈ నిర్ణయానికి బీజేపీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.దీంతో నయినార్ నాగేంద్రన్ నగరంలో మోదీసభకు అనువైన రెండు ప్రాంతాలను ఎంపిక చేశారు. మహాబలిపురం సమీపం తిరువిడంధై వద్ద సైనిక యుద్ధ సామగ్రి ప్రదర్శన జరిపిన ప్రాంతం మోదీ సభకు అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ స్థలంతోపాటు పూందమల్లి వద్దనున్న 'వేల్స్ ఫిల్మ్‌సిటీ' ప్రాంతాన్ని కూడా ఆయన పరిశీలించారు. ఈ రెండు ప్రాంతాలే కాకుండా చెంగల్పట్టు సమీపంలోను రెండు ప్రాంతాలను ఆయన పరిశీలించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# శబరిగిరులపై మకరజ్యోతి దర్శనం

(మొదటి పేజీ తరువాయి)

కేరళ హైకోర్టు ఆదేశాలతో దర్శన కోటాపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దాంతో పోలీసులు పక్కాగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ మకర దర్శనం కోసం సన్నిధానం, పంబ, శబరిమల కొండ, నీలిమల ప్రాంతాలు అయ్యప్ప స్వాములతో కిక్కిరిసిపోయాయి. దాంతో బుధవారం ఉదయం 10గంటల తర్వాత పంబ నుంచి సన్నిధానానికి భక్తులను అనుమతించ లేదని సమాచారం. పంచగిరులు.. నీలిమల, కరిమల, శబరిమల, అప్పాచిమేడు, అలుదామేడు ప్రాంతాల్లో ఈ దివ్య జ్యోతి దర్శనం స్పష్టంగా కనిపించింది. దాంతో ఆయా ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. శబరిమలలో సంక్రాంతి పండగ వేళ.. పంచగిరులపై మకరవిలక్కు (మకర జ్యోతి)గా అయ్యప్ప స్వామి వారు దర్శనమిస్తారని భక్తులు ప్రగాఢ విశ్వాసం. గత కొన్ని శతాబ్దాలుగా ఈ ఆచారం కొనసాగుతోంది. దాంతో లక్షలాది మంది భక్తులు శబరిమలకు మకర సంక్రాంతి వేళ.. తరలివస్తారు. మరోవైపు ఈ రోజు అంటే.. బుధవారం మధ్యాహ్నం 3.13 గంటల నుంచి మకర సంక్రాంతి పుణ్యకాలం ప్రారంభమైంది. దీంతో స్వామివారికి మేల్ శాంతుల పేరిట తంత్రిలు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఇక జనవరి 12వ తేదీన పందళం రాజప్రసాదం నుంచి బయలుదేరిన స్వామివారి ఆభరణాలు ఈ రోజు సాయంత్రం 5.20 గంటలకు స్వామివారి సన్నిధికి చేరుకున్నాయి. వాటిని స్వామివారికి అలంకరించి.. మహదీపారాధన నిర్వహించారు. ఈ దీపారాధన అనంతరం పొన్నంబలమేడు కొండపై మకరజ్యోతి మూడుసార్లు దర్శనమిచ్చింది. అంటే సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల వరకు అంటే పావుగంట మధ్య మూడుసార్లు స్వామివారు దీప రూపంలో దర్శనమిచ్చారు. జనవరి 19వ తేదీ వరకు స్వామివారి దర్శనం కొనసాగనుంది. ఆ మరునాడు అంటే జనవరి 20వ తేదీ ఆలయాన్ని మూసివేయనున్నారు.

# కోడి పందాల జోరు..

- తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి
- ఎపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు
- భారీగా తరలిచ్చిన తెలుగు రాష్ట్రాల వీక్షకులు
- ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు
- ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర నేతల రాకతో హడావిడి



విజయవాడ, **జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా మొదలయ్యాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదితరులు తిలకించారు. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి. గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబలపట్నంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు.



కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

# పల్లె సీమలు కళకళలాడాలి

(మొదటి పేజీ తరువాయి)

నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకల్లో చంద్రబాబు కుటుంబం పాల్గొంది. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలు భార్య భువనేశ్వరితో సహా కుటుంబసభ్యులతో కలిసి సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. ఇక బుధవారం భోగి పండగ వేళ.. సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని, శ్రీభరత్ దంపతుల పిల్లలు ఎద్దుల బండిలో ఊరేగారు. ఈ సందర్భంగా ఎద్దుల బండిని బెలూన్లతో అందంగా అలంకరించారు. ఈ ఎద్దుల బండిపై వారు వారంతా అటుఇటు తిరిగారు. దేవాన్ష్‌తోపాటు శ్రీభరత్ దంపతుల చిన్నారులు సైతం ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలందరికీ చేతులు ఊపుతూ ఎద్దుల బండిలో తిరిగారు. అనంతరం ఈ ఎడ్ల బండి దిగి.. స్థానికంగా ఉన్న చిన్నపిల్లకు వీరు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పిల్లల్లో ఆనందం



వెల్లువిరిసింది. తన స్వగ్రామం నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రి నారా లోకేశ్ స్వగ్రామానికి చేరుకున్న సంగతి తెలిసిందే. నాలుగు రోజులపాటు వీరు స్వగ్రామంలోనే ఉండి.. సంక్రాంతి సంబరాలు జరుపుకోనున్నారు. మంగళవారం ఉదయం స్వగ్రామంలో ఏర్పాటు చేసిన.. ముగ్గుల పోటీలను సీఎం సతీమణి నారా భువనేశ్వరితోపాటు నారా బ్రాహ్మణి పరిశీలించారు. లాగే చిన్నారులకు ఆటల పోటీలు.. మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్స్ ÷ట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భారీగా బాలురు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. అలాగే గ్రామస్తుల నుంచి అర్జీలను సీఎంతోపాటు ఆయన తనయుడు, మంత్రి నారా లోకేశ్ స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారికి తండ్రి తనయులు భరోసా ఇచ్చారు. ఇక మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. నాలుగు రోజులపాటు ఈ సంబరాల్లో పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి అమరావతికి చేరుకోనున్నారు.

# ఉత్సాహంగా సాగిన కైట్ ఫెస్టివల్

## పరేడ్ గ్రౌండ్‌లో సందడిగా ఎగిరిన పతంగులు -నోరూరించేలా స్వీట్ స్టాల్స్

హైదరాబాద్, **జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**



సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ వేదికగా 'అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ 2026' ప్రారంభమైంది. రంగురంగుల పతంగులతో భాగ్యనగర ఆకాశం ఒక అద్భుతమైన కాన్వాస్‌లా మారిపోయింది. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలో ప్రపంచం నలుమూలల నుంచి కైట్ ఫ్లయర్స్ తరలివచ్చారు. రష్యా, పోర్చుగల్, సింగపూర్, శ్రీలంక, థాయిలాండ్, ఉక్రెయిన్, వియత్నాం, జపాన్, ఇటలీ, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా వంటి 19 దేశాల నుండి 40 మంది నిపుణులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. అలాగే భారత దేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ స్థాయి కైట్ ప్లేయర్స్ పాల్గొని వైవిధ్యమైన పతంగులను ఎగురవేస్తున్నారు. భూమి నుండి ఆకాశానికి రంగురంగుల సందేశాలు పంపుతున్నారా అన్నట్టుగా గ్రౌండ్ అంతా పతంగులతో నిండి పోయింది. డాల్ఫిన్లు, కార్టూన్ క్యారెక్టర్లు, డ్రాగన్లు, భారీ ఆకారాల్లో ఉన్న గాలిపటాలు సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఇక్కడి ప్రజల ఉత్సాహం, ఆతిథ్యం అద్భుతం అని అంతర్జాతీయ ఫ్లయర్స్ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ఏడాది మరికొన్ని పతంగులతో పాటు ప్రత్యేక ఆకర్షణలు కూడా తోడయ్యాయి. అక్కడ వివిధ రాష్ట్రాల సంప్రదాయ మిఠాయిల స్టాల్స్ ఆహార ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. జనవరి 16 నుంచి 18 వరకు పరేడ్ గ్రౌండ్‌లో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్, అలాగే గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ ఫెస్టివల్ కూడా జరగనున్నాయి. ఇదిలావుంటే కైట్ ఫెస్టివల్‌కు తోడు స్వీట్ ఫెస్టివల్ కూడా అలరించింది. రకరకాల స్వీట్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

# లేబర్ కోడ్ లను అమలు పరచాలి

### ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి -రైతు కూలి సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ డిమాండ్

### నల్ల చట్టాల జీవోలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం -క్లాక్ టవర్ వద్ద జీవో ప్రతులు దహనం






**అనంతపురం ప్రతినిధి, జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి జి రాంజీ కొత్త చట్టాలను అమలులోకి తెచ్చిన సందర్భంగా కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా తెచ్చిన నల్ల చట్టాల జీవోలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు 44 చట్టాలను రద్దు చేసి 4 చట్టాలను అమలులోకి తెచ్చిన సందర్భంగా వాటిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని సూచించారు. అందులో భాగంగా తెచ్చిన ఆ నల్ల చట్టాల ప్రతులను క్లాక్ టవర్ వద్ద రైతు కూలి సంఘం, పట్టణ పేదల సంఘం, భారత కార్మిక సంఘాల సమైక్య, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో దహనం చేశారు. భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలి, ఉద్యమకారులపై పీడియట్ కేసులో ఎత్తివేయాలి, కార్పొరేట్ కు అనుకూలంగా తెచ్చిన చట్టాలని రద్దు చేయాలి, కేంద్రం తెచ్చిన విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలి అంటూ నినాదాలు చేశారు.

**ప్రభుత్వం కక్షగట్టి జిల్లా కార్యదర్శి అప్పలరాజు అరెస్ట్**

ఈ సందర్భంగా రైతు కూలి సంఘం కృష్ణ మాట్లాడుతూ 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం వాటిని రద్దుచేసి జి రామ్ జి కొత్త పథకం ప్రవేశపెట్టడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. 2013 భూ సేకరణ వ్యతిరేకంగా పరిశ్రమలను నెలకొల్పారని అయితే పరిశ్రమలు, రైతులుతో చర్చించి న్యాయం చేయాలని అడిగితే... కూటమి ప్రభుత్వం కక్షగట్టి అనకాపల్లి రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పలరాజుని అరెస్టు చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగా చట్టాలను తుంగలోకి తొక్కి వారికి రావాల్సిన డబ్బుని రాకుండా చేయడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేస్తున్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను దుయ్యబట్టారు. ఉద్యమకారుడు అయినటువంటి అప్పలరాజు అతనిపై అన్యాయంగా పిడి యాక్ట్ ఉపయోగించి, జైల్లో పెట్టడం జరిగిందని మండిపడ్డారు. తక్షణమే పిడి యాక్ట్ ను రద్దుచేసి అప్పలరాజును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చినటువంటి జీవోలను సంక్రాంతి భోగిమంటలలో వేసి కాల్చామన్నారు. రాబోయే కాలంలో ఈ జీవోలకు వ్యతిరేకంగా ప్రజల వైపు నుండి బలమైన ఉద్యమాలను చేస్తామనే హెచ్చరించారు.

**రైతుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్**

భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం మాట్లాడుతూ గతంలో కార్మికులు రక్తార్పణ చేసి తెచ్చుకున్న 44 లేబర్ కోడ్ చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని సూచించారు. అందులో భాగంగా మహాత్మ జాతి ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం మహాత్మ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చడం సరైనది కాదని పేర్కొన్నారు. అనకాపల్లిలో రైతుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రైతుల భూములను ప్రభుత్వాలు కొల్లగొడుతున్నాయని , రైతులకు న్యాయం చేయాలని అడిగిన రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పలరాజు పై పీడీ యాక్ట్ చట్టం కింద అరెస్టు చేయడం సమంజసం కాదని వ్యక్తపరిచారు. ఇప్పుడు అమలు చేసిన నల్ల చట్టాలను రద్దుపరిచి, పాత చట్టాలను అమలు




చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి ధర్నాలో భాగంగా అనంతపురం నగరంలో క్లాక్ టవర్ వద్ద నల్ల చట్టాల జీవో ప్రతులను దహనం చేశామని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిరాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని హెచ్చరించారు.

**హాజరైన వివిధ పార్టీల నాయకులు, సభ్యులు**

ఈ కార్యక్రమంలో పట్టణ పేదల సంఘం అధ్యక్షుడు వీరనారాయణప్ప, జిల్లా కమిటీ సభ్యులు ఏరి స్వామి, పట్టణ పేదల సంఘం ఉపాధ్యక్షుడు ఫక్రుద్దీన్, పట్టణ పేదల సంఘం టౌన్ కమిటీ సభ్యుడు కటారి రాజు, పట్టణ పేదల సంఘం కమిటీ సభ్యుడు నాగరాజు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సమితి నరసింహులు, మున్నా,, సంతోష్ నాయక్, అంజి తదితరులు పాల్గొన్నారు

## కొత్తూరు సుబ్బరాయునిలో ముగ్గుల పోటీలు

### ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.

**పాణ్యం ప్రతినిధి ప్రజా రిపబ్లిక్ న్యూస్. జనవరి 14.** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. రాష్ట్ర దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్యనిర్వాహణాధికారి యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన విజేతలకు జడ్జీలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల రోటరీ క్లబ్ సభ్యులు అనుముల మాణిక్యం, వీరారెడ్డి, ప్రశాంత్ రెడ్డి సిబ్బంది తదితరులు, గ్రామము మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన



**గుత్తి జనవరి 14( రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి సామాజిక చెడులు, రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై గ్రామాల్లో చైతన్యం చేసిన గుత్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని లచ్చానిపల్లి, కొజ్జేపల్లి, చెర్లోపల్లి, పూలకుంట, బ్రాహ్మణపల్లి గ్రామాలలో సి.ఐ రామారావు తన సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సామాజిక చెడులు వల్ల కలిగే దుష్పరిణామాలు... మద్యం, జూదం, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు గురించి వివరించారు. అదేవిధంగా... రోడ్డు భద్రతపై మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం సురక్షితమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అలాగే... ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ, అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని తెలియజేశారు. ఆన్‌లైన్ మోసాల బారిన పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని సి.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతరలో ఏలాంటి వసూళ్లు చేయలేదు

### --ఘనంగా మాచాని శివశంకర్ జన్మదిన వేడుకలు

### -- ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మాచాని శివశంకర్



**ఎమ్మిగనూరు, జనవరి, 14,(రిపబ్లిక్ న్యూస్):**శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవస్థానం ఎమ్మిగనూరు జాతర లో అక్రమ వసూళ్లు చేస్తున్నారని కొందరు నోరు పారేసుకున్నారు. 2014 నుండి డబ్బులు పెంచుకోకుండా దాదాపు 12 సంవత్సరాలు పెంచలేదు కొందరి వర్తకులు అబద్ధాలు మాట్లాడుతూ ఇలా చెప్పడం మంచిది కాదని తెలియజేస్తూ జాతర బ్రహ్మాండంగా జరిపినారని తెలియజేస్తూ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మాచాని శివశంకర్ పుట్టినరోజు సందర్భంగా జాతరలోని వర్తకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.తేరు మేటిదారులకు 2012 నుండి నాలుగు సార్లు పెంచడం జరిగింది అయితే కూడా జాతర వైభవం ఎక్కడ తగ్గించకుండా మా సొంత డబ్బులతో నిర్వహిస్తూ ఆ తర్వాత వచ్చిన దాన్ని తీసుకోవడం జరుగుతుంది.దీనికి ఎండోమెంట్ ఈవో ప్రమేయం ఉండదని తెలిపారు.

## ఎస్టి మోర్చా పట్టణ అధ్యక్షునిగా ఆదినారాయణ నియామకం



**గుత్తి జనవరి 14( రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు పట్టణ అధ్యక్షులు బీసీ వెంకప్ప మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్టీ మోర్చా పట్టణ అధ్యక్షునిగా ఆదినారాయణ నియమకం భారతీ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ఆదేశాల మేరకు నియామక పత్రం అందజేసి పార్టీ బలోపేతం చేసే విధంగా జరగబోయే ఎలక్షన్లలో ప్రతి ఒక చోట మన అభ్యర్థులని పోటీ చేసే దిశగా ఉండాలని తెలియజేశారు ఆదినారాయణ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు నా వంతు సహాయ సహకారాలు పార్టీకి బలోపేతం చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ తిమ్మారెడ్డి జిల్లా కార్యదర్శి బలకా నారాయణ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేపల్లి లక్ష్మయ్య ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు మాణిక్యం రొయ్యల నారాయణ గపట్టణ ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు నూర్లహసన్ బాషా మరియు ప్రేమ్ కుమార్ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కందుల హేమలత మాజీ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ మాజీ పట్టణ అధ్యక్షులు మూలింటిబాలకృష్ణ మాజీ యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు జనార్దన్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు రంగరాజు పవన్ కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## రోడ్డు భద్రత నియమాలపై, నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించిన ఆత్మకూరు డిఎస్పి- ఆర్.రామాంజి నాయక్

**పాములపాడు జనవరి 14 రిపబ్లిక్ న్యూస్:-** జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి-ఆర్. రామంజి నాయక్, ఆత్మకూరు రూరల్ సి.ఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, మరియు పాములపాడు ఎస్సై- పి.తిరుపాలు ల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పాములపాడులో గ్రామసభ నిర్వహించడమైనది.

ఈ సందర్భంగా ఆత్మకూరు డిఎస్పి- ఆర్.రామాంజి నాయక్, రూలర్ సిఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై- పి.తిరుపాలు లు గ్రామ సభలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రతపై పంచసూత్రాలు అయిన హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, మద్యం త్రాగి వాహనము నడపరాదని,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని,ఓవర్ లోడ్ ఆటోలలో ప్రయాణం చేయరాదని, తెలియజేయడం జరిగింది.

మీరు నడుపు వాహనములకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, నడిపే వ్యక్తికి ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ లోన్స్, ఆప్స్, ఓటిపి ల గురించి, ఆన్లైన్ ట్రాన్సక్షన్స్, ఆన్లైన్ లో ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామని చెబితే నమ్మవద్దని, అలాగే తెలిసినవారు ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామంటే నమ్మవద్దని, స్వయంకృషిని నమ్ముకోవాలని తెలియజేయడం జరిగింది.మహిళలపై జరిగే నేరాలు



గురించి, బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది.దొంగతనాలు, చైన్ స్నాచింగ్లు జరుగుతున్నాయి కాబట్టి విలువైన ఆభరణములు, వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండవలెనని, ఒంటరిగా వెళ్లకూడదని హెచ్చరిక చేశారు. రైతులు పంట పొలాలకు మందులు కొట్టేటప్పుడు తప్పనిసరిగా నోటికి గుడ్డ కట్టుకోవాలని లేదా మాస్క్ వేసుకోవాలని తెలియజేయడం జరిగింది. లేనట్లయితే ఆ మందు పిచికారి చేసేటప్పుడు గాలిపీల్చి అస్వస్థకు గురవుతారన్నారు.ఇటీవల కాలంలో కొన్ని కుటుంబ కలహాలతో, అప్పులు అని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రతి సమస్యకు ఒక పరిష్కారం తప్పక ఉంటుందని కనుక ఎట్టి పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకోకూడదని అన్నారు.మీరు చేసుకున్న అప్పులకు, గొడవలకు పూర్తి కుటుంబాన్ని ఆత్మహత్యలకు ఉసిగొల్పకూడదని, బలవంతంగా ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రేరేపించడం మహాపాపం అన్నారు. మీకు ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి, సమస్యను పరిష్కరించుకోవాలని తెలియజేయడం జరిగింది.

ఇటీవల కాలంలో పిల్లలు సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైందని, తల్లిదండ్రులు పిల్లలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, సెల్ ఫోన్లు ఇవ్వకుండా చూడాలన్నారు.

ఏ సెలవులు వచ్చినా కూడా పిల్లలు ఈతకు కె.సి. కెనాల్, తెలుగు గంగ, వాగులు, వంకలు మరియు బావుల వద్దకు వెళుతున్నారని, ఇది ప్రమాదకరమన్నారు. కనుక పిల్లలు ఎక్కడకు వెళుతున్నారనేది పెద్దలు(తల్లిదండ్రులు) గమనించాలన్నారు. పిల్లలు మీరు ఎక్కడికి వెళ్లాలన్న తల్లిదండ్రులకు చెప్పాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మన భారత దేశ ప్రజలందరికీ పేరుపేరునా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు

**పాములపాడు జనవరి 14 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు, ఆయన సతీమణి టేకూరి.రేణుక, కుమారులు టేకూరి.కుందన్, టేకూరి.యువ, గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ లు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, కేంద్ర,రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యే లకు, ఎంపీలకు, నాయకులకు, భారతదేశ ప్రజలందరికీ, ప్రతి ఒక్కరికి భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు ు వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు మాట్లాడుతూ భోగి పండుగ రేగి పండ్లను పిల్లలపై పోస్తూ భోగిపండ్ల పండుగ చేసుకుంటూ భోగభాగ్యాలతో తులతూగాలనిసంక్రాంతి ఉత్సవాలలో గంగిరెద్దుల కోలాహలంతో, రంగవల్లుల హరివిల్లులతో, పాల పొంగళ్లతో, హరిదాసుల కీర్తనలతో సరదాగా సంక్రాంతి జరుపుకుంటూన్నాం అన్నారు.

కనుమ పండుగతో ఏడాది పొడవునా మన కష్టంలో పాలుపంచుకునే పశు సంపదను పూజిస్తూ కమ్మని అనుభూతితో కనుమ పండగ జరుపుకోవాలని అన్నారు. మీరు, మీ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.

భోగి మంటల భోగ భాగ్యాలు ఈ విధంగా ఉంటాయన్నారు. రంగు రంగుల రంగవల్లులు,

కనుల విందుగా గొబ్బెమ్మలు, హరిదాసుల భజన కీర్తనలు, కర కరలాడే చకినాల్ గారెలు, ఘుమ ఘుమలాడే పొగలు గక్కె పొంగళ్ళు, పట్టు చీరెలు, పావడాలు, పరికిణీలు, పీ పీ మంటూ సన్నాయిలు, గంగిరెద్దులు గంట సవాళ్లు, డూ డూ డూ డూ బసవన్నలు, ఆకాశంలో రెప రెపలాడే పతంగులు, తియ్యగ తిని తియ్యగా మాట్లాడాలని అన్నారు. నువ్వులు శక్కరి దిని నూరేళ్లు బతుకు అంటూ మన పెద్ద మనుషుల చల్లని దీవెనెలు పిల్లల నోము, కొత్త కోడలు నోము అందరికీ ఉంటాయన్నారు. ఈ పండుగకు క్రికెట్ టోర్నమెంట్లు, కబడ్డీ, ఇతర ఆటల పోటీలు,కోడి పందేలు , పొట్టేళ్ల పోటీలు, ఎద్దుల పందాలు, కొలువుదీరిన బొమ్మల కొలువులు ఉంటాయన్నారు. వృషభ రాజముల పూజల కనుమ సంతోషాల సంక్రాంతి. తెచ్చెను ముదమున కొత్త క్రాంతి విరజిల్లాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, మీకూ, మీ కుటుంబ సభ్యులకు, మన భారత దేశ ప్రజలందరికీ పేరుపేరునా భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

# రక్తదానంపై అపోహాలు వద్దు

**- రక్త దానం చేసిన లింగాల గ్రామ యూత్ ను అభినందించిన ఎస్ఐ- పి.తిరుపాలు**



**పాములపాడు జనవరి 14 రిపబ్లిక్ న్యూస్:-** సంక్రాంతి పండుగ సందర్భంగా పాములపాడు మండలంలోని, లింగాల గ్రామములో కర్నూలు వారి అక్షయ బ్లడ్ బ్యాంక్ మరియు లింగాల యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో నవీన్, తెప్పలి.విష్ణు, తెప్పలి.అశోక్ కుమార్, ఎడిటర్ తుపాకుల.రమేష్, ఎం.అశోక్, శంకర్, శివ, భాస్కర్, భార్గవ్, మదన్, ఇతర యువకులు 2వ సారి రక్తదానం చేసి ప్రాణదాతలు కావడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని ఎస్సై- పి.తిరుపాలు, గ్రామ సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, ఎడిటర్ తుపాకుల.రమేష్ లు సందర్శించి, రక్తదానం చేసిన 32 మంది లింగాల యువకులకు పండ్లు ఇచ్చి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ సమాజ సేవా కార్యక్రమాలలో యువకులు ముందుండాలని అన్నారు. రక్తదానంపై ఎవరు కూడా అపోహాలు పెట్టుకోవద్దని రక్త దానం మరి ఒకరికి ప్రాణదానం అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా దయచేసి స్వచ్ఛందగా రక్త దానం చేసి, ప్రాణాపాయంలో ఉన్న వారికి భవిష్యత్తును ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల యువకులు, అక్షయ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# వి.తిమ్మాపురంలో నీటి కష్టాలు తీర్చేది ఎవరు





**ఎమ్మిగనూరు, జనవరి, 14,(రిపబ్లిక్ న్యూస్):**మంత్రాలయం మండలం వి.తిమ్మాపురం గ్రామంలో లో ఏర్పాటు చేసిన కుళాయిలకు నీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు విలేకరుల కు తెలిపారు. కుళాయిలకు ఉన్న వాల్స్ విరిగిపోవడంతో అధికారులు మరమ్మతులు మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు సరఫరా లేకపోవడంతో గ్రామంలో ఇతర కాలనీల దగ్గరకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నామని తెలిపారు. అధికారులను నీటి సరఫరా చేయాలని కోరిన పట్టించుకోవడంలేదని అధికారులు మొద్దు నిద్రలోనుండి మేల్కొని నేటి సమస్య తీర్చాలని గ్రామస్తులు తెలిపారు.

# జీవోల రద్దు కోరుతూ భోగిమంటల్లో సీపీఐ నిరసన



**గుత్తి జనవరి 14( రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని మెడికల్ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు, అనంతపురం జిల్లాలో 590, 847 జీవోలను రద్దు చేయాలని కోరుతూ భోగిమంటల్లో కాల్చి నిరసన తెలిపారు. ప్రజల పక్షాన నిలబడతామని, ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలని సీపీఐ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి రమేష్, మండల కార్యదర్శి రాందాస్, పట్టణ కార్యదర్శి రాజు యాదవ్, సీనియర్ నాయకులు షఫీ, మహిళా సంఘం నాయకురాలు మహమూద తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పక్కదారి

**ఎమ్మిగనూరు, జనవరి, 14,(రిపబ్లిక్ న్యూస్):**

ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు.. ఆరు కాయలు అన్నట్లుగా సాగుతోంది. పేద, మధ్యతరగతి వర్గాలు మూడు పూటలా అన్నం తినేలా రూపాయికి కిలో చొప్పున బియ్యం అందజేసే ఆహార భద్రత పథకం అధికారుల నిర్లక్ష్యంతో అభాసుపాలవుతోంది. అక్రమార్కులు యథేచ్ఛగా దందా నడిపిస్తూ రేషన్ బియ్యాన్ని రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్న అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న తీరుపై పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.



# పాముురాయ్ వెంకటేష్

# రౌడీ దర్బార్

## దళితుల భూమి కాజేసేందుకు కుట్ర -దళితుల భూమిని ఆక్రమిస్తే ఉద్యమిస్తాం

## పీహెచ్ పీఎస్ మన్నెపాకుల మాధవ హెచ్చరిక






**అనంతపురం ప్రతినిధి, జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్):**

2005 సంవత్సరంలో శంకరయ్య అనే వ్యక్తితో దళిత కుటుంబానికి చెందిన పెద్దన్న కొనడం జరిగింది. అప్పటినుంచి ఆ భూమిలో పెద్దన్న కుటుంబం అనుభవంలో ఉంది. అయితే ఇది జీర్ణించుకోలేని కొందరు అక్రమార్కులు దౌర్జన్యంగా కాజేసేందుకు కుట్రపన్నారు.ఆ కుట్రలో భాగంగా 2021 నుంచి పెద్దన్న భూమి పై కన్ను వేసిన అగ్రకులాల గద్దలు ఆ భూమిని ఎలాగైనా లాక్కోవడం కోసం ఏకంగా దాడులకు తెగబడుతున్నారు. అందులో భాగంగా పాము రాయి వెంకటేష్, అతని అనుచరులు, గుట్టు రామాంజనేయులు, పోలీస్ కానిస్టేబుల్ అయిన చంద్రశేఖర్ రెడ్డి దళిత పెద్దన్నను చంపుతామంటూ బెదిరిస్తున్నారు. పెద్దన్న కుటుంబానికి ఆ గ్రామంలో ఎవరు సపోర్టుగా లేరనే ఉద్దేశంతోనే పెద్దన్నను చంపేందుకు కుట్రపన్నారు. కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి మనోహర్ అనే వ్యక్తి నుంచి రెండు ఎకరాలు భూమిని కొన్నట్లు చెబుతుండడం హాస్యాస్పదం.

రెవెన్యూ రికార్డులలో దళిత పెద్దన్నకు రైట్స్ ఆఫ్ రికార్డ్స్ ప్రకారం వన్ బి, అడంగల్, ఆర్ హెచ్, డైక్లాట్, ఈసీ తదితర రెవెన్యూ పత్రాలు ఉన్నప్పటికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా రెవెన్యూ అధికారులు దళిత పెద్దన్నకు న్యాయం చేయడం లేదు. సచివాలయ సర్వే హద్దులు చూపించిన కూడా పాముురాయి వెంకటేష్ అనుచరులు భూహక్కుదారులు అయినా దళిత పెద్దన్న భూమిని దౌర్జన్యం చేసి ఆక్రమించేందుకు విశ్వ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. నాలుగు సంవత్సరాలుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా దళిత కుటుంబం తిరిగినా కూడా అధికారులు స్పందించిన పాపాన పోలేదు. అధికారులు స్పందించకపోగా కేవలం దళితుడనే ఉద్దేశంతోనే పెద్దన్న భూమి సమస్యను ఏ రెవెన్యూ అధికారి కూడా నాలుగేళ్లలో కనీసం ఏమి నీ సమస్య అని అడిగిన పాపాన పోలేదు. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యానికి అనంతపురం జిల్లాలో ఎంతోమంది దళితులు భూ సమస్యల్లో విసిగి వేసారిపోయి ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. దళితుల భూ సమస్యలను ఏ రెవెన్యూ అధికారి కూడా పట్టించుకోకపోవడంతో అనంతపురం రూరల్ మండల పరిధిలోని సోమలదొడ్డి గ్రామంలో దళిత పెద్దన్న భూ సమస్య సమస్యగానే మిగిలింది. కేవలం రెవెన్యూ అధికారులు ప్రతి నెల తమ వేతనాలను తీసుకునే వాటి మీద ఉన్న శ్రద్ధ... పేద దళిత సామాజిక వర్గాలకు రెవెన్యూ అధికారులు న్యాయం చేయకపోవడం ఎంతవరకు సమంజసం. జిల్లా కలెక్టర్ చొరవ చూపి రూరల్ మండల పరిధిలో దళిత పెద్దన్నకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపి న్యాయం చేయాలి.

### పాముురాయి వెంకటేష్ చంపుతామని బెదిరింపు

ఈ సందర్భంగా పత్రికా విలేఖరులతో ఆల్ ఇండియా ప్రజాసేన హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మన్నెపాకుల మాధవ మాట్లాడుతూ అనంతపురం రూరల్ మండలం పరిధిలోని సోమల దొడ్డి గ్రామ పొలం సర్వేనెంబర్ 151 లో 7.62 పైకి 2.37 ఎకరాల భూమి నీలకంఠప్ప, పెద్దన్న అనే వీరు 2005లో శంకరయ్యతో కొన్న భూమి అని పేర్కొన్నారు. అందులో భాగంగా దళిత పెద్దన్న కు చెందిన ఆ భూమి సోమల దొడ్డిలో ఉన్న నారాయణ కళాశాల వెనుక భాగాన ఉందని తెలిపారు. 2021 నుంచి ఆ భూమిని కొందరు అక్రమార్కులు దౌర్జన్యంగా కాజేసేందుకు కుట్ర పన్నారన్నారు. దళిత పెద్దన్నకు చెందిన భూమి కోసం అతన్ని ఎన్నో సమస్యలు ఇబ్బందులకు గురిచేసారని,అయితే పెద్దన్న కుటుంబానికి చెందిన భూమిని పాముురాయి వెంకటేష్, గుట్టు రామాంజనేయులు, పోలీస్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తులు దౌర్జన్యం చేసి ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి మనోహర్ అనే వ్యక్తితో రెండు ఎకరాల భూమిని కొన్నట్లు తెలుపుతూ దాడి చేసేందుకు కుట్ర పన్ని ఎవరైనా ఈ భూమిలోకి వస్తే చంపుతామని బెదిరిస్తున్నారని అయితే వీటిని ప్రజా సేన హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దళితుల భూములను ఆక్రమిస్తే అడిగే నాథుడెవరూ లేరని ఆక్రమించు కుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, డిజిపి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తదితరులకు వినతి పత్రం అందజేశామని,అయితే రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేసేమని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న కూడా దళిత పెద్దన్న భూమి సమస్య తీరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సమస్యను మండల, జిల్లా సర్వేలతో సర్వే చేయించి సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని ప్రజాసేన హక్కుల సమితి డిమాండ్ చేస్తోందన్నారు. దళిత పెద్దన్నకు ఎవరూ లేరనే ఉద్దేశంతోనే అతనిపై దౌర్జన్యం చేస్తున్నారని అతని జోలికి ఎవరైనా వస్తే వదిలిపెట్టి ప్రసిద్ధి లేదని హెచ్చరించారు.

### దళిత పెద్దన్నకు అండగా ఉంటాం ..మన్నెపాకుల మాధవ

దళిత పెద్దన్న భూమికోసం పాముురాయి వెంకటేష్, గుట్టు రామాంజనేయులు, పోలీస్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి లుచంపుతామని బెదిరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. దళితుల పక్షాన నిలబడి ఏ సమస్యనైనా ఎదుర్కొంటామని దళిత పెద్దన్నకు అండగా ఉంటామని మన్నెపాకుల మాధవ తెలిపారు. అందులో భాగంగా బుధవారం దళిత పెద్దన్న భూమిలో కంపచెట్లను తొలగిస్తుంటే పాముురాయి వెంకటేష్, అతని అనుచరులు వచ్చే బెదిరించి అడ్డుకున్నారన్నారు. అడ్డుకున్న వారికి ... ఊహక్కుదారుడైన దళిత పెద్దన్న ... మీ దగ్గర ఉన్న డాక్యుమెంట్లను తీసుకురామని చెబితే అవి తీసుకురాక పోగా.... దౌర్జన్యం చేయడం సరైనది కాదని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు 7 ఎకరాల 62 సెంట్లు పైకి సర్వేనెంబర్ నువ్వు 151 లో ఉన్న రెండు ఎకరాల 37 సెంట్లు భూమిని సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. నాలుగు సంవత్సరాలుగా తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోగా దళితుల భూమి అనే ఉద్దేశంతోనే నాన్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు న్యాయం చేయకపోగా ఏళ్ల తరబడి దళిత కుటుంబాన్ని వేధిస్తున్నారన్నారు. దళితుల భూమి అనే ఉద్దేశంతోనే పాముురాయి వెంకటేష్ అతని అనుచరులు దళిత పెద్దన్నని చంపుతామంటున్నారని పెద్దన్నకు పాముురాయి వెంకటేష్, పోలీస్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి, గుట్టు రామాంజనేయులు నుంచి ప్రాణహాని ఉందని తెలిపారు. పెద్దన్నకు ఏమి జరిగినా వారైతే బాధ్యత అని పేర్కొన్నారు.అయితే పెద్దన్నకు న్యాయం జరిగే వరకూ దయచేసి నాకు సమితి పోరాడుతామన్నారు.

### దళితుడనే ఉద్దేశంతో రెవెన్యూ అధికారులు స్పందించరు

రూరల్ మండల పరిధిలోని సోమలదొడ్డి గ్రామంలో సర్వేనెంబర్ 151 లో ఉన్న 7.62 ఎకరాల పైకి 2.37 ఎకరాల భూమిని శంకరయ్య అనే వ్యక్తి నుంచి కొన్నామని పేర్కొన్నారు. అయితే తమకు రెవెన్యూ రికార్డులులలో వన్ బి, అడంగల్, ఆర్ హెచ్, డైక్లాట్, ఈసీలు ఉన్నాయని సూచించారు. అయినా కూడా నాలుగు సంవత్సరాలుగా తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని, అధికారులు ఎవరూ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. 2005 నుంచి తాము ఆ భూమిలో అనుభవంలో ఉన్నామని తెలిపారు. అయితే 2021 నుంచి ఆ భూమిపై కొందరు అక్రమార్కులు దౌర్జన్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాముురాయి వెంకటేష్, కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి , గుట్టు రామాంజనేయులు కలిసి కబ్జా చేసి తీరుతాం మీకు దిక్కుకొచ్చిన చోట చెప్పుకోండి, ఈ భూమిలోకి ఎవరైనా వస్తే కచ్చితంగా చంపి తీరుతాం అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చొరవ చూపి దౌర్జన్యం చేసి చంపుతామని బెదిరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమని కాపాడాలని వేరుకున్నారు.




### కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి దౌర్జన్యాలను అరికట్టండి

ఏళ్ల తరబడి అనుభవంలో ఉన్న భూమిని కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి దౌర్జన్యం చేసి లాక్కోవాలని చూస్తున్నారు. ఇది రెండు ఎకరాల భూమి నాది అంటూ దీనిలో ఎవరైనా నా భూమి అని వస్తే చంపుతామంటూ బెదిరిస్తున్నారు.దళితుల భూములు కాజేసేందుకు ఏకంగా కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి కుట్ర పన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని సోమల్ దొడ్డి గ్రామ పొలం సర్వేనెంబర్ 151 లో 7.62 ఎకరాల పైకి 2 ఎకరాల భూమిని అక్రమంగా ఆక్రమించాడు. ఈ భూమి దళిత పెద్దన్న కుటుంబానికి చెందినది. అయితే పెద్దన్న కేవలం దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అనే దురుద్దేశంతోనే కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి ఎలాగైనా ఆ భూమిని తన సొంతం చేసుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు.

జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చొరవచూపి దళిత పెద్దన్నకు చెందిన భూమిని కాజేసేందుకు కుట్రపన్న కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

# పి పి పి విధానాన్ని రద్దు చేయండి

## వైద్య విద్యను బ్రతికించండి. - కామ్రేడ్లు డిమాండ్..

**ఓబులవారిపల్లి జనవరి 14 రిపబ్లిక్ న్యూస్.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిపిపి విధానాన్ని రద్దుచేసి వైద్య విద్యను బ్రతికించాలని కామ్రేడ్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని బుధవారం డిమాండ్ చేశారు,

సంక్రాంతి సందర్భంగా భోగిమంటల్లో రాష్ట్ర ప్రభుత్వం పిపిపి విధానంపై తీసుకొచ్చిన 107, 108, 590 జీవోలను ఓబులవారిపల్లె మండలం గోవిందం పల్లె పంచాయతీలో సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రైల్వే కోడూరు కార్యదర్శి చిన్నయ్య జ్యోతి ఆయన అనుచరులు ఆ భోగిమంటలలో వేసి దగ్ధం చేయడం జరిగినది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేయాలని వైద్య విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడ వద్దని ప్రభుత్వానికి హితువు పలికారు టిడిపి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నికలలో హామీ ఇచ్చిన మాట తప్పిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేదలకు వైద్య విద్య ను దూరం చేసి ప్రజారోగ్యానికి ముప్పుగ, వైద్య విద్యకు శాపంగా, మారిన జీవోలను రద్దు చేయాలి మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ నిలుపుదల చేసి పేదలకు వైద్య విద్యను మరింతగా అందుబాటులోకి తేవాలని కోరారు. ఇప్పుడు ప్రతిపక్షంలోఉన్న వైఎస్ఆర్సిపి పార్టీ వైద్య విద్యను పేదలకు దూరం చేసే జీవోలను తీసుకువచ్చి వైద్య విద్యను 50% ప్రైవేటీకరణ చేస్తే,అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ గగ్గోలు పెట్టి పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన కూటమి ప్రభుత్వం

అధికారంలోకి వస్తేనే వంద రోజుల్లో 107 108



జీవోలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్నప్పటికీ ఇచ్చిన హామీలలో భాగంగా జీవోలను రద్దు చేయకపోగా 100% వైద్య విద్యను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. పిపీపి విధానం వల్ల కేవలం వైద్య విద్యార్థుల నష్టపోవడంతో పాటు సామాన్య ప్రజలు వైద్యం ఉచితంగా చేపించుకోవాల్సినటువంటి పరిస్థితి ఉండదన్నారు. వైద్య కళాశాల రాష్ట్రానికి వస్తే దాని పక్కనే ఒకటి ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు అవుతుంది దానివల్ల సామాన్య ప్రజలు వైద్యం చేయించుకోవడానికి అవకాశం ఉంటుంది. పిపిపి విధానం వల్ల పేదలకు విద్యతోపాటు వైద్యం కూడా దూరం చేసేటటు వంటి పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థులు ఒకవైపు లక్షలలో ఖర్చుపెట్టి ఇంటర్ తో పాటు నీట్ శిక్షణకు విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి చదివిస్తున్నారు నీట్ లో అర్హతలు సాధించిన తరువాత వారికి పిపిపి విధానం వల్ల రాష్ట్రంలో ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులో లేకుండా పోతాయని మండిపడ్డారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉండాల్సిన వైద్య విద్యను లాభాల వైద్య విద్యగ మార్చే ప్రయత్నం పిపిపీ విధానమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 590 ద్వారా 107.108 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించడంతో పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాల్సిన ఈ వైద్య కళాశాలలను ప్రైవేట్ భాగ్యసామికే అప్పగించడం ప్రభుత్వ భూములు భవనాలు మౌలిక సదుపాయాలు ఆసుపత్రులు దీర్ఘకాలం పాటు ప్రైవేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పిపిపీ విధానంలో యాజమాన్య కోటాలో సీట్లకు భారీ ఫీజులు విధించే అవకాశం ఉందని దీనివల్ల పేద, మధ్య,తరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవ్వాల్సి వస్తుందని తెలిపారు, వైద్య విద్య సీట్లు పెరుగుతాయన్న ప్రభుత్వ హామీలు అపద్ధపు మాటలేనని విమర్శలు చేశారు, దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణను వేగవంతం చేసినట్లే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తున్నదని మండిపడ్డారు. ప్రభుత్వ వైద్య విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 107 108 590 రద్దు చేయాలని డిమాండ్ చేశారు,లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతామన్నారు,. ఈ కార్యక్రమంలో గోవిందంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి దార్ల సుబ్రమణ్యం. సిపిఐ నాయకులు కొరముట్ల బ్రహ్మయ్య. జ్యోతి నాగేంద్రబాబు. జ్యోతి సుబ్రహ్మణ్యం. లింగం సుబ్రమణ్యం. మిద్ది అజయ్ బాబు. తదితరులు పాల్గొన్నారు

## మేకలచిన్నేపల్లి లో పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 14 రిపబ్లిక్ న్యూస్**

చౌడేపల్లి మండలం శెట్టిపేట పంచాయతీ మేకల చిన్నేపల్లిలో గల ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థులు 2004-05 అపూర్వ కలయిక జరిగింది తమతో పాటు ముందు చదువుకున్న పూర్వపు విద్యార్థులు 2003-04 కలసి పాఠశాల విద్యార్థుల కోసం రూ. 5 లక్షలతో ప్రార్థన మందిరం( షెడ్డు ) నిర్మాణం చేపట్టారు విద్యార్థుల కోసం వారు అంకితం చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత కలుసుకున్న నేస్తాలు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ముచ్చటించుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్న వారందరూ కలుసుకొని మధురానుభూతులను పంచుకున్నారు. అరేయ్, ఒరేయ్ అనుకుంటూ ఆప్యాయంగా పిల్లలు వారి భవిష్యత్తు చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మహిళలు కలుసుకొని ఆనందభూతిని పొందారు అనంతరం సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. ఉపాధ్యాయులను సాలువాలు పుష్పాలతో సత్కరించారు.భవిష్యత్తులో చదువుకున్న పాఠశాలకు అవసరమయ్యే వసతులను సమకూర్చుతామని ఈ సందర్భంగా వారు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వపు విద్యార్థులు - 2004 -05 పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణారెడ్డి జయంతి వేడుకలు



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 14 రిపబ్లిక్ న్యూస్**

చిత్తూరు మాజీ ఎంపీ దివంగత నూతన కాలువ రామకృష్ణారెడ్డి జయంతి వేడుకలను చౌడేపల్లి బస్టాండ్ లో ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయాన్నే బస్టాండ్ లోని ఎన్ రామకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు పుంగనూరు చిత్తూరు ప్రజలకు దివంగత నూతన కాలువ రామకృష్ణారెడ్డి చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి నారాయణ రాజు ,అర్జున్ రాయల్,గిరి నాయుడు, పవన్ కుమార్ ,పంజాని పల్లి బాబు నాయుడు, చంగల్ రాయుడు, కుమార్ రెడ్డి ,వెంకటరమణ, ప్రభాకర, రమేష్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చుక్కావారి పల్లిలో గడ్డివామి దగ్ధం : 50 వేలు ఆస్తి నష్టం




**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 14 రిపబ్లిక్ న్యూస్** గడ్డివామి దగ్ధమై రూ 50 వేలు ఆస్తి నష్టం సంభవించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధ్యత రైతు కథనం మేరకు....మండలంలోని పందిల్లపల్లి పంచాయతీ చుక్కావారి పల్లి ఆమూరు మురళికి గ్రామంలో గడ్డివామి ఉంది సాయంత్రం వామి నుంచి పొగలు రావడంతో చుట్టుప్రక్కల వారు అదుపు చేసే ప్రయత్నం చేశారు.ఆలోపే పుంగనూరు నుంచి అగ్నిమాపక సిబ్బంది తరలివచ్చి మంటలను పూర్తిగా అదుపు చేశారు.ఈ ప్రమాదంలో దాదాపు రూ 50 వేలు ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు వాపోయాడు ప్రమాదానికి గల కారణం తెలియాల్సి ఉంది.

## ప్రాణం తీసిన పతంగి మాంజా

### బైక్‌పై వెళ్తుండగా మాంజా తగిలి కోసుకుపోయిన మెడ

సంగారెడ్డిరూరల్



పతంగి మాంజా ఓ వ్యక్తి ప్రాణం తీసింది. గొంతుకు కోసుకుని మృతిచెందాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా పరిధిలోని సంగారెడ్డి మండలం ఫసల్‌వాదిలో బుధవారం జరిగింది. సంగారెడ్డి రూరల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ ప్రాంతానికి చెందిన అవదేష్ కుమార్(38) వరి కోతల సమయంలో పసల్‌వాది గ్రామానికి వచ్చి కొద్దిరోజులుగా ఇక్కడే నివాసం ఉంటున్నాడు. అయితే బుధవారం మధ్యాహ్నం బైక్‌పై పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి ఫసల్‌వాది వెళుతున్న క్రమంలో పతంగి మాంజా గొంతుకు బలంగా కోసుకుపోయింది. తీవ్రంగా గాయపడి కింద పడిపోయాడు. వెంటనే అతడిని 108 ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని కుమారుడు భానుప్రతాప్ భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

## వసతి గృహంలో భోగిమంట -పిల్లలకు భోగి పళ్ళు

**శకుంతల రాయలసీమ**

**కర్నూలు ప్రతినిధి, జనవరి 14,( రిపబ్లిక్ న్యూస్)**

రాయలసీమ మహిళా సంఘ్ నిర్వహిస్తున్న అశోక్ నగర్ పంప్ హౌస్ దగ్గర ఉన్న నిరాశ్రయుల గృహంలో భోగి సందర్భంగా భోగిమంటలు వేసి, పిల్లలకు భోగి పళ్ళు పోయడం జరిగింది. రాయలసీమ మహిళా సంఘ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సబ్ ఎ,ర్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ రాయలసీమ శకుంతల మాట్లాడుతూ భోగి పండుగ రోజు భోగిమంటలు వేసి, మనకు ఉన్న అజ్ఞానాన్ని, ద్వేషాలన్ని వదిలి జ్ఞానంతో ఉండాలని అన్నారు. అలాగే మన ఇంట్లో ఉన్న పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేయడం ఆనవాయితీ. అప్పుడు అన్ని చెక్కతో చేసే సామాన్లు ఉండేవి అవి పాతగా ఉంది ఇంట్లో పెట్టడం వలన రోగాలు రావడం జరిగేవి, అందుకే సంవత్సరానికి ఒకసారి వచ్చే సంక్రాంతి పండుగనాడు భోగి మంటలు ఆ





వస్తువులను పారవేసేవారు. అలాగే ఈరోజు పిల్లలకు భోగి పళ్ళు కూడా పోస్తారు. రేగుపండ్లనే భోగి పండ్లు అని ఈరోజు సంబోధిస్తారు. భోగి పళ్ళతోపాటు పూలు, చిల్లర పైసలు, చెరుకు గడలు చాక్లెట్లు అన్నీ కలిపి పిల్లలకు తలపై పోస్తారు. రేగి పళ్ళు కూడా సూర్యుని వర్ణంలో ఉంటాయి కాబట్టి పిల్లలకు వేయడం వల్ల ఆరోగ్య ప్రయాతగా దీర్ఘాయుష్షు గా ఉంటారని మన పెద్దల నమ్మకాన్ని మనం కూడా ఇలాగే కొనసాగిస్తున్నాం ఈ కార్యక్రమంలో ధరణి, కళావతి, గౌతమి నిరాశ్రయులు పాల్గొన్నారు

## జగిత్యాల" ప్రభుత్వ నర్సింగ్ హాస్టల్ లో విద్యార్థినుల నిర్బంధం"

**----జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డులో గల ప్రభుత్వ నర్సింగ్ "హాస్టల్ వార్డెన్ అరాచకం"**

**----భారత్ సురక్ష సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు ఆరోపణ**

**రాయికల్ పట్టణం జనవరి14( రిపబ్లిక్ న్యూస్)**

అనాగరికంగా లౌకిక రాజ్యంలో అన్ని మతాలు సమానమే అన్ని మతాల పండగలను సమానంగా గౌరవించవలసిన కొందరు అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ హిందూ మత పండగల విషయానికి వచ్చేటప్పటికి కక్షపూరితమైన ధోరణిని అవలంబిస్తూ విద్యాసంస్థల్లో వసతి గృహాలలో హిందూ విద్యార్థిని విద్యార్థులపై వారి పండగలపై విషం కక్కుతున్నారు దీనికి ఉదాహరణ



నర్సింగ్ హాస్టల్ సంఘటన హాస్టల్ వార్డెన్ హిందువులకు ముఖ్యమైన పండగలలో ఒకటైన సంక్రాంతికి విద్యార్థినులను తమ సొంత ఊర్లకు పంపించకుండా విద్యార్థుల ఫోన్లను కూడా లాక్కుని తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశం కూడా లేకుండా చేసి గదులలో నిర్బంధించటం చాలా అమానుషం ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక తల్లిగా సంరక్షకురాలిగా వ్యవహరించవలసిన వార్డెన్ నియంతగా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించటమేనని విద్యార్థినిలు తమ కుటుంబ సభ్యులతో గడిపే అవకాశాన్ని లేకుండా చేసి పండుగ సంతోషాన్ని హరించిన వార్డెన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని వెంటనే ఆమెను విధుల నుంచి తొలగించాలని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు సామాజిక సమరసతా వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ మరియు నాయకులు అక్కినపల్లి కాశీనాథం సింగం గంగాధర్ బాసెట్టి ప్రభాకర్ నరేందుల శ్రీనివాస్ ఎడమల వెంకట్ రెడ్డి సిరిపురం గంగారం భాశెట్టి దుబ్బరాజం కొత్తకొండ బాలన్న గాధాసు భూమన్న బొందుకూరి శ్రీనివాస్ నరేందర్ తదితరులు డిమాండ్ చేశారు

## జగిత్యాల లో వొడ్నాల రాజశేఖర్ కు ఘన సన్మానం

**-----జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయిన పెల్లి ప్రసాద్ రావు కార్యవర్గము**






**రాయికల్ పట్టణం జనవరి14( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వొడ్నాల రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయిన సందర్భంలో తపస్ కుటుంబ సభ్యులు వారిని కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్ లు మాట్లాడుతూ వొడ్నాల రాజశేఖర్ తపస్ సామాన్య కార్యకర్త నుండి మండల అధ్యక్షుడిగా జిల్లా అధ్యక్షుడిగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా వివిధ హోదాల్లో పనిచేస్తూ, రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనందుకు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అయిల్నేని నరేందర్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంఘ విస్తరణకు బలోపేతానికి కృషి చేయాలని సూచించారు వొడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లా శాఖ సహకారంతో పెద్దలు నరేందర్ రావు అశోక్ రావు మహిపాల్ రెడ్డి , జిల్లా తపస్ కుటుంబ సభ్యుల సహకారంతో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు అందరికీ అందుబాటులో ఉంటూ సంఘ నిర్మాణంలో ముందుండి పోరాడుతానని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు వెంకటరమణ రావు జిల్లా మాజీ అధ్యక్షులు బోనగిరి దేవయ్య జిల్లా బాధ్యులు చెరుకు మహేశ్వర శర్మ,చుక్క మల్లికార్జున్ కొలుముల శ్రీనివాస్ మల్యాల్ రావు కొండూరి రజనీకాంత్ నాగమల్ల రమేష్ జకిలేటి శ్రీనివాసరావు విద్యాసాగర్ కోటేశ్వరరావు సురేష్ రాయికల్, భీమారం, మేడిపల్లి జగిత్యాల తదితర మండలాల తపస్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తపస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లో ప్రశాంతంగా ఎన్నికలు

## నిర్వహించడంలో ఎస్సై సోమేశ్వర్ నీ సిబ్బందిని చిరు సత్కారం చేసిన సామ్రాట్ గోవర్ధన్ సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సంగారెడ్డి జిల్లా కమిటీ డైరెక్టర్

**ఆందోల్ ప్రతినిధి జనవరి 14( పబ్లిక్ న్యూస్)** కొండాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించడం జరిగింది ప్రతి గ్రామానికి తను సమయపాలన పాటిస్తూ ప్రతి గ్రామాన్ని ఎన్నికలు లో ఎలాంటి సమస్యలు జరగకుండా ప్రశాంతంగా ఎలాంటి సమస్యలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించిన కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి అలాగే సిబ్బంది పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరిని సమయాని




కేటాయించి ఎట్లాంటి సమస్యలు జరగకుండా ఎక్కడ సమస్యలు జరిగిన తానే స్వయంగా సిబ్బందితో వెళ్లి సమస్యలను పరిష్కరించారు కాబట్టి సామ్రాట్ గోవర్ధన్ సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సంగారెడ్డి జిల్లా డైరెక్టర్ ఎస్సై సోమేశ్వరుని ఘనంగా సన్మానించారు వారి సిబ్బందిని కూడా ఘనంగా సన్మానించారు అందరిని సన్మానించి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండలం ఎస్సై శ్రీమతి శ్రీ కే సోమేశ్వరి ఏఎస్ఐ రామ్మోహన్ హెడ్ కానిస్టేబుల్ ఆర్ బసవరాజ్ కానిస్టేబుల్ ముస్తఫా పిసి జగన్నాథ్ పిసి పాండు ఉమెన్ పి సి సభ ఈ కార్యక్రమంలో భాగస్వాములై మా చిరు సత్కారాన్ని ఈ కార్యక్రమంల తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల నిర్లక్ష్యం కారణంగా వ్యక్తి మృతి










**హత్నూర : 14 జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్ )** పోలీసుల నిర్లక్ష్యం వల్ల హత్నూర మండల ఈ ఘటన జరిగింది నేను అనగా ఉష్ణగాళ్ల బాలమ్మ w/o గంగయ్య నాకు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె వుంది నా రెండవ కుమారుడు లక్ష్మయ్య s/0 గంగయ్య వయస్సు 31 గారిని మంగాపురం మాదారం రాజు రెండవ కూతురు నందిని వయస్సు 26 గత యాడది క్రితం ఇల్లరికం వివాహం జరిగింది కొద్దీ రోజులవరకు సంసార జీవితం సఫిగానే జరిగింది కొద్దీ రోజుల నుండి సంసారములో విషయంలో గొడవలు జరుగుతున్నాయి నా కొడుకుని మరియు టార్చర్ మరియు నన్ను కొడుతున్నారు 11/12/2025 నాడు హత్నూరకు వచ్చినాడు ఇంటికి ఎందుకు వచ్చావు అని అడుగుతే మా మామ మా అత్త మా బామ్మర్ది అత్త పేరు ఎల్లమ్మ మామ పేరు రాజు బామ్మర్ది పేరు సంపత్ వీళ్ళు నన్ను కళ్ళు కట్టేసి చేతులు కట్టేసి కట్టారు ఇంట్లో డోర్లు పెట్టి కూడా కొట్టారు నువ్వు ఇంట్లో ఉంట్టే ఉంటే అన్నంలో మందు పెట్టి చంపస్తాం అని బెదిరిచారు నన్ను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ముందుగానే పి ఎస్ హత్నూరలో కంప్లీట్ ఇచ్చాను కానీ పోలీసులు ఎలాంటి యాక్షన్ తీసుకోలేదు మైలాండాలనుండి సంగారెడ్డి కూడా చాలా భయభ్రాంతులకు గురి చేశారు మైహిల కమిషన్ కఠినంగా చర్యలు తీసుకోవాలని మాకు న్యాయం జరిగేలాగున చూడాలని మా యొక్క మనవి

## సంక్రాంతి పండుగ సందర్భంగా రాయికల్

# గోసంగి యువజన సంఘం ముగ్గుల పోటీలు





**రాయికల్ పట్టణం జనవరి 14( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పోచమ్మ వాడ గోసంగి యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గోసంగి కుల రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి ,సంఘ అధ్యక్షులు కలమడుగు పెద్ద నర్సయ్యఅల్లే పూరషోత్తం, మాట్లాడుతూ ముగ్గులు వేయడం అంటే నేలను అలంకరించడం తో పాటు మన ఇంటి ఆచారాలను సంప్రదాయాలను గౌరవించడం అదేవిధంగా ఇంటి ముగింట వేసిన ముగ్గు ఇంటికి కొత్తకల తెస్తుంది మనసుకు ప్రశాంత ఇస్తుందిని వారు అన్నారు ఈ సందర్భంగా న్యాయ నిర్నేతలుగా వేల్పుల గంగరాజం, కడకుంట్ల అభయ రాజ్ చెంగలి మహేష్ ముగ్గుల పోటీలో పాల్గొని గెలుపొందిన మహిళలకు మరియు పిల్లలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాజా మాజీ 4 వ వార్డు కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి బహుమతులు అందజేశారు అదేవిధంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహంగా బహుమతులు అందజేశారు ఇందులో సీనియర్ విభాగంలో మొదటి కలమడుగు సునీత బహుమతి రెండవ బహుమతి కలమడుగు ప్రియాంక జూనియర్ విభాగంలో మామిడిపల్లి మానస, కలమడుగు వినిత బహుమతులు పొందారు

ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షులు సొరపాక గంగవ్వ, కలమడుగు బాలామణి, గోసంగి యువజన సంఘం సభ్యులు కలమడుగు నారాయణ, సోరుపాక రవీందర్, కేతం గంగరాజం, కలమడుగు భూమేష్, సొరపాక శివరామకృష్ణ, కలమడుగు రమేష్, సిర్ర ప్రణయ్ కుమార్ కలమడుగు రాజశేఖర్, మల్యాల రాజు, కలమడుగు రాజం, అల్లే బీమయ్య, తదితరులు పాల్గొన్నారు

# గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత కరెంటు బాండ్ పేపర్లను పంపిణీ చేసిన సిరికొండ సర్పంచ్:బొడ్డు. దత్తు.

**సిరికొండ 14 జనవరి (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ఇచ్చిన మాటకు కట్టుబడి పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాల కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు కరెంట్ ఫ్రీ ఇస్తున్నట్లు ప్రభుత్వం ద్వారా వచ్చిన బాండ్ పేపర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రీ ఉప సర్పంచ్ తోకల రాజు వార్డు సభ్యులు షేక్ ఇమామ్ కాబ్బే రామారావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముందర లబ్ధిదారులకు బాండ్ పేపర్లు పంచడం జరిగింది. సిరికొండ సర్పంచ్ బొడ్డు.దత్తు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల కోసం ఆలోచించే పార్టీ అని అన్నారు. అదేవిధంగా సన్న బియ్యం, మహిళలకు బస్సు ఫ్రీ,




500 కు గ్యాస్ సిలిండర్ రైతులకు రుణమాఫీ,రైతులకు రైతు భరోసా, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగులకు 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనాని అన్నారు. ఈకార్యక్రమంలో సిరికొండ సర్పంచ్ బొడ్డు. దత్తాత్రీ, ఉప-సర్పంచ్,



తోకల. రాజు పాలకవర్గం, సభ్యులు షేక్. ఇమామ్,కాస్బే. రామారావు,మరియు జేల్ల. భూమన్న,ఎల్లయ్య, మున్వర్, జావుల్, సుర. నారాయణ, హఫీజ్, శంకర్, మహేష్, జావుల్, ఫిరోజ్, గొర్ల. రాజు,అత్తర్, సద్దాం,బత్తుల. రాజేశ్వర్, సూర్యవంశి. కాంతారావు, ముఖిమ్ పాషా, మరియు సిరికొండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహా గెలుపు కోసం

## 6వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినాదులాపురం రమేష్

## కష్టపడ్డ కార్యకర్తలకు మాత్రమే అవకాశం ఇవ్వాలి

**ఆందోల్ ప్రతినిధి జనవరి 14( రిపబ్లిక్ న్యూస్ )** ఆందోల్ నియోజకవర్గం అభివృద్ధి కొరకై దామోదర్ రాజనర్సింహం ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలుపు కోసం పోరాడిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు కార్యకర్తలకు కాంగ్రెస్ కార్యకర్తలు అవకాశం ఇవ్వాలని సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నేను సైతం ముందుండి నా నావంతు నేను అనగా 6 వార్డ్ కౌన్సిలర్ నదులపురం రమేష్ బరిలో దిగుతున్నా అని తెలియజేస్తున్నానులి మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలుపు కోసం నేను కష్టపడ్డ కాబట్టి ఆయన ప్రోత్సాహం నాకు ఎల్లవేళలా ఉంటుందని వ్యక్తిత్వం చేసుకున్నాం



# వంశీకృష్ణ ను భూపతిపూర్ మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్ మహేందర్ గౌడ్ సన్మానం



**రాయికల్ పట్టణం జనవరి 14( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండల అర్చక సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన భూపతిపూర్ గ్రామ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు కాకుష్తం వంశీకృష్ణని గ్రామ నాయకులు మండల కాంగ్రెస్ కార్యదర్శి మహేందర్ గౌడ్ మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్ ఆలయ చైర్మన్ సంకోజి మహేష్,నాగెల్లి తిరుపతి సన్మానించారుఈ కార్యక్రమంలొ అర్చకులు వెంకట రమణ, ప్రదీప్ ఉన్నారు.

# మైతాపూర్ మూడో వార్డు అనుమల్ల రమ సత్య నారాయణను శాలువాతో సత్కరించిన రాయికల్ మండల పద్మ శాలి సంఘ అధ్యక్షులు గాజంగి అశోక్ ఆధ్వర్యంలో సన్మానం



**రాయికల్ పట్టణం జనవరి 14( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం మహితపూర్ గ్రామంలో పద్మశాలి సమాజం నుండి గెలుపొందిన 3 వ వార్డ్ సభ్యురాలు అనుమల్ల రమ సత్యనారాయణని మంగళవారం రోజున రాయికల్ మండల పద్మ శాలి సంఘ అధ్యక్షులు గాజెంగి అశోక్ గారి ఆధ్వర్యంలో మహితా పూర్ గ్రామంలో సన్మానించారు మండల పరిధి లోని గ్రామాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులకు సన్మానం చేస్తునట్టు మండల పద్మ శాలి సంఘ అధ్యక్షులు గా జేంగి అశోక్ తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పద్మ శాలి సంఘ ప్రధాన కార్యదర్శి పారిపెల్లి నారాయణ ప్రచార కార్యదర్శి శ్రీపతి లక్ష్మి నారాయణ సహాయ ప్రచార కార్యదర్శి కడుకుంట్ల మనోహర్ కార్యవర్గ సభ్యులు అనుమల్ల భూమేశ్వర్ మరియు మైతపూర్ పద్మశాలి సంఘ సభ్యులు బండి భూమయ్య. అనుమల్ల సత్యనారాయణ కండ్లపెల్లి నరహరిచిప్ప అశోక్ బేతి రాజు బండి శ్రీనివాస్ దాసరి గంగాధర్ దాసరి లక్ష్మణ్ దాసరి గంగారాం పారిపెల్లి మల్లయ్య చిప్ప రామ్ అనుమల్ల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.....

# అత్త మామ వేధింపులతో ఇల్లరికం అల్లుడు ఆత్మహత్య

## శ్లోక సముద్రంలో అమ్మ అన్నా తమ్ముడు

**సంగారెడ్డి ప్రతినిధి జనవరి 14 (రిపబ్లిక్ న్యూస్)** హత్నూర. గ్రామానికి చెందిన ఉష్ణగళ్ళ లక్ష్మణ్ గత ఒక సంవత్సరం క్రితం మంగాపూర్ గ్రామానికి చెందిన మాదారం రాజు యొక్క కూతురికి పెద్దల సమక్షంలో ఇల్లరికం వెళ్లారు వీరి యొక్క సంసారం మూడు నెలలు సాఫీగా సాగిందిగత 6 నెలల గరువాత సాగుతున్న సంసార విషయంలో లక్ష్మణ్ యొక్క అత్త ఎల్లమ్మ మరియు మాదారం రాజు వారి యొక్క కుమారుడు సంపత్ లక్ష్మణ్ చిత్రహింసలు చేస్తూ కాలు చేతులు కట్టేసి కొట్టి





అవమానపరిచారు ఈ విషయంలో లక్ష్మణ్ మనో ద్వేగానికి గురై అత్త మామ నన్ను చంపుతారని భయంతో మనస్థాపానికి గురై తాగిన మత్తులో మంగళవారం సాయంత్రం 7:30 కు ఆత్నూర గ్రామానికి చెందిన చాకు చెరువులో దూకాడు బుధవారం ఉదయం 14/01/2026 రోజున స్థానికుల సమాచారం ప్రకారం ఇట్టి విషయం తెలుసుకున్న పోలీసులు చెరువులో నుండి గ్రామ సిబ్బందితో బయటకు తీసి నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పటల్ కి పోస్టుమార్టం తరలించారు

# సంక్రాంతితోనే ఉత్తరాయణం ప్రారంభం !

**జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**
కాలగమనంలో మార్పును సూచించేదే సంక్రాంతి. చలికాం ముగిసిపోయి..వెచ్చని అడుగులు పడుతున్నాయన్న సంకేతం ఇచ్చేదే సంక్రాంతి. సూర్యుడు దక్షిణాయంనం నుంచి ఉత్తరాయణంలోకి పయనించేది కూడా సంక్రాంతి నుంచే. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఉత్తరాయణం పుణ్యకాలం మొదలవుతుంది. ఈ ఉత్తరాయణాన్ని దేవతలకు సంబంధించిన కాలంగా పరిగణిస్తారు. అందుకే ఈ కాలాన్ని ఆధ్యాత్మికంగా ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈరోజు నుంచి వివాహం, గృహప్రవేశం, నామకరణం, కొత్త వ్యాపారం వంటి ఇతర శుభ కార్యాలపై ఉన్న నిషేధం కూడా తొలగిపోతుంది. హిందువుల పండుగలు అన్నీ కానుగతిని బట్టి నిర్ణయించినవే. ఇందులో శాస్త్రీయతతో పాటు, బలమైన సందేశం ఉంది. పండగల వైశిష్ట్యం అంతాఇంతా కాదు. ప్రతి పండగ వెనక పరమార్థం ఉంది. వాటిని ఆరించే విధంగా చేస్తున్నవే పండగలు. సంక్రాంతి పండగ తెలుగు వారికి పెద్ద పండగే అయినా...దేశంలోని పలు ప్రాంతాల్లో దీనిని పలు రకాలుగా జరుపు కుంటారు. తెలుగు పంచాంగం ప్రకారం మకర సంక్రాంతి పండుగని సూర్యుడు రాశి మార్పు ఉత్తరాయణం ప్రారంభానికి సూచికగా భావిస్తారు. ఇదే రోజున శ్రీమహావిష్ణువుకు అంకితం చేసిన షట్తిల ఏకాదశి అరుదైన కలయిక ఏర్పడుతోందని చెబుతున్నారు పండితులు. ఈ ప్రత్యేక యోగంలో చేసే పవిత్ర స్నానం, దానధర్మాలు, పూజలు మామూలు రోజులు చేసే పూజాఫలం కంటే అనేక రెట్లు ఎక్కువ పుణ్యాన్ని ఇస్తుందని నమ్ముతారు. షట్తిల ఏకాదశి ఉండటం వల్ల ఈరోజుకు మరింత విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల్లో మకర సంక్రాంతి పండుగకి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. హిందువులు ఈ సంక్రాంతి పండుగని పెద్ద పండుగగా జరుపుకుంటారు. అంతే కాకుండా ఆధ్యాత్మిక శుద్ధి, నూతన శక్తికి సంబంధించిన పండుగగా పరిగణిస్తారు. ఈ పండుగ వేళ పవిత్ర స్నానాలు, దానధర్మాలు, పూజలు, సూర్యారాధన వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణం ప్రారంభిస్తాడు. అలాగే హిందూ సంప్రదాయం ప్రకారం మకర సంక్రాంతి రోజు చేసే దానధర్మాలు, పుణ్య కార్యాలు, పరిహారాలు ఏడాది పొడవునా సుఖశాంతులు, సిరిసంపదలు, శ్రేయస్సు కలిగిస్తాయని నమ్మకం. ఈ సంక్రాంతి పండుగ రోజు సాధారణంగా ఇరుగు పొరుగు వారికి పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు ఇస్తారు. సంక్రాంతి పండుగ, మకర సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులకు.. గొబ్బెమ్మలకు.. హరిదాసుల పాటలకు.. బసవన్నల ఆటలకు.. నువ్వుల మిఠాయిలకు.. గాలిపటాలు ఎగరేయడానికి ఇలా ఎన్నో సంబరాలకు ప్రసిద్ధి. ఈ సంక్రాంతి పండుగను పంటల పండుగ అని.. అలాగే మార్పు తీసుకొచ్చే పండుగ అని కూడా అంటారు. అలాగే ఈ పండుగలు అనేవి మన వర్తమాన, భవిష్యత్తులను గుర్తుచేస్తూ.. స్పృహతో మలచుకోవాలి అనే విషయాలను గుర్తుచేస్తాయి. అంతే కాకుండా ఈ సంక్రాంతి పండుగ రోజున




సూర్య భగవానుడిని నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో పూజించి నైవేద్యాలు సమర్పించడం వల్ల ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని పండితులు చెబుతారు. వేకువజామున లేచి తలంటుకుని స్నానం చేసి సూర్యభగవానుడికి నమస్కరించి అర్ఘ్యం వదలాల్సి ఉంటుంది. అంటే ఈ పండుగ రోజుల్లో స్నానం చేయకపోతే కనుక 7 జన్మల పాటు రోగాల బారిన పడి నిర్ధనుడై జీవిస్తాడని శాస్త్రంలో చెప్పారు. కాబట్టి పవిత్రమైన సూర్య సంక్రమణం సమయంలో స్నానం చేయడం ఎంతో శుభప్రదం. ఈ పండుగ మూడు రోజులు ఎంత పని ఉన్నా ఎలా ఉన్నా స్నానం మాత్రం తప్పకుండా చేసి శుచిగా ఉండాలి.ముఖ్యంగా ఈ మూడు రోజులు తెల్లవారు జామున నిద్రలేచి సూర్యోదయం వేళ స్నానం చేసి సూర్య నమస్కారం చేస్తే ఎంతో పుణ్యప్రదం. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ రోజుల్లో ఆచరించే పూజలు, నోములు,బొమ్మల కొలువు ఎంతో ఆనందంతో పాటు సర్వ శుభాలను కలగజేస్తాయని నమ్మకం కలుగుతుంది.పంచభూతాలలో పరమాత్మను దర్శించగలిగి, జ్ఞానమనే చీకటి నుంచి వెలుగు మార్గాన పయనమే సంక్రాంతి సూర్యదేవుడికి ఫలపుష్పాదులను సమర్పించి పూజిస్తారు. సంవత్సరంలో పన్నెండు సంక్రాంతులు వచ్చినా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే కాలం పుణ్యపదమని నమ్మకం.ధనుర్మాసంలో వానలు తగ్గి భూమి పొడిగా ఉంటుంది. ఆవుపేడ కలిపిన నీటిని చల్లి ముగ్గులు పెడితే కంటికి ఇంపుగా ఉండడమే కాకుండా పురుగులు, విష కీటకాలు ఇంట్లోకి రావు. సున్నంతో పెట్టిన ముగ్గులు, గడపలు, గొబ్బెమ్మలకు పెట్టిన పసుపు కుంకుమలు ఇంటికి శోభనివ్వడమే కాకుండా పసుపు సూక్మజీవు లను నశింపజేస్తుంది. హరిదాసులు, నందీశ్వరుడినే నాట్యమాడించే గంగిరెద్దుల వారు ఇచ్చినది తీసుకుని సంతృప్తిగా వెళ్లడం దానగుణాన్ని పెంపొందిస్తుంది. క్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, సన్నిహితుల కోసం సంప్రదాయ వంటలు తయారు చేస్తారు. సాధారణంగా సంక్రాంతి నైవేద్యాలలో కట్టుపొంగలి, చక్కెర పొంగలి ఉంటాయి. పొంగలిలో ఉపయోగించే పెసరపప్పు, మిరియాలు, జీలకర్ర, అల్లం శ్లేష్మాన్ని పోగొట్టి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. నెయ్యి శరీరానికి పుష్టిని, ఎముకలకు బలాన్ని ఇస్తుంది. తెల్లవారు జామునే లేవడం, స్నానం, భగవంతుని ప్రార్థించడం, పూజ, నైవేద్యాలు, ఆరోగ్య కారకం. పార్వతి దేవి శివుని భక్తగా పొందడానికి తపన్ను చేసి పూజించి.. పెనరపప్పు, బియ్యం, నెయ్యి కలిపి వండిన పొంగలిని వివేచన చేసినట్లు పురాణ కథనం.

# పడిపోయిన టమోటా ధరలు

## మదనపల్లె మార్కెట్‌లో కిలో 25కే విక్రయం

మదనపల్లె,**జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**:మదనపల్లెలో కిలో టమోటా రూ.25కు పడిపోయాయి. మంగళ వారం మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌కు 90 మెట్రిక్ టన్నుల టమోటా మాత్రమే వచ్చాయి. వాటిలో పది కిలోల మొదటి రకం టమోటాలు రూ.250, రెండో రకం రూ.230, మూడో రకం రూ.200లతో వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేశారని మార్కెట్ సెక్రటరీ జగదీష్ తెలిపారు. పదిరోజుల క్రితం కిలో టమోట రూ.50 పలుకగా, వారం రోజులుగా రేట్లు రోజు రోజుకు తగ్గు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పతనం కావడంతో కనీసం పంటలు వేసేందుకు ఖర్చు చేసిన పెట్టుబడి కూడా రావడం లేదని, ధరలు ఇలాగే కొనసాగితే వ్యవసాయం చేయకుండా మానేయడమే మేలని రైతులు అంటున్నారు. మార్కెట్ యార్డులో ధరలు పతనం కాగా బహిరంగ మార్కెట్‌లో మాత్రం టమోటా ధరలు అకాశాన్నంటు తుండడంతో వినియోగదారులు బేంబేలెత్తుతున్నారు. బహిరంగ



మార్కెట్‌లో మొదటి రకం కిలో టమోటా రూ.50 పలుకుతుండడం గమనార్హం. మరికొన్ని చోట్ల ఈ ధర మరింత ఎక్కువగా తీసుకుంటున్నారు. ఈ ధరలవల్ల పంట పండించే రైతు తీవ్రంగా నష్టపోతుండగా వ్యాపారులు మాత్రం అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు బాట ధర కల్పించేలా చర్యలు తీసుకోవాల్సి కోరుతున్నారు.

# మరోమారు రాజ్యసభకు నో

## దిగ్విజయ్‌కు పార్టీ పరోక్ష సూచన



భోపాల్,**జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మూడోసారి రాజ్యసభకు పోటీ చేయడం లేదని చెప్పారు. ఏప్రిల్ 2026లో ఆయన పదవీకాలం ముగియనున్నది. అయితే మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ శాఖ అధ్యక్షుడు ప్రదీప్ అహిర్‌వార్ నుంచి అభ్యర్థన రావడం వల్ల దిగ్విజయ్ తన రాజ్యసభ సీటును త్యాగం చేయబోతున్నట్లు తెలుస్తున్నది.షెడ్యూల్ కులాలకు చెందిన నేతను ఎగువ సభకు పంపాలని భావిస్తున్నట్లు ప్రదీప్ తెలిపారు. జనవరి 13వ తేదీన ప్రదీన్ ఓ లేఖ రాశారు. సామాజిక న్యాయం కోసం మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ సీటుపై ఓ దళితుడిని పంపాలని భావిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో ఎస్సీలు 17 శాతం ఉన్నట్లు తెలిపారు. రాజ్యసభను వదిలేది నా చేతుల్లో లేదని, కానీ తన రాజ్యసభ సీటును ఖాళీ చేస్తున్నానని దిగ్విజయ్ ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. 2014 నుంచి ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. మధ్యప్రదేశ్ సీఎంగా యాన రెండు సార్లు బాధ్యతలు నిర్వర్తించారు. 1993 నుంచి 2003 వరకు ఆయన సీఎంగా చేశారు. 2003లో ఓడి పోయిన తర్వాత రాజకీయాలకు దిగ్విజయ్ స్వస్తి పలికారు. పదేళ్ల తర్వాత ఆయన రాజ్యసభలోకి ఎంట్రీ ఇచ్చారు.

# అమెరికాలో చేరేది లేదు

## గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్

కోపెన్‌హాగెన్,జ**జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**
అమెరికాలో స్వాధీనంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులపై గ్రీన్‌ల్యాండ్ స్పందించింది. తాము అమెరికాలో చేరబోమని, డెన్మార్క్ యూనియన్‌లోనే ఉంటామని గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ పేర్కొన్నారు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని, తమ దేశాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు అమెరికా



బెదిరింపులకు దిగుతోందని మండిపడ్డారు. అమెరికానా, డెన్మార్కా ఎంపిక చేసుకోమంటే.. తాము డెన్మార్క్‌నే ఎంపిక చేసుకుంటామని స్పష్టం చేశారు. వాస్తవానికి గ్రీన్‌ల్యాండ్ డెన్మార్క్‌లో భాగమని జెన్స్ ఫ్రెడరిక్ పేర్కొన్నారు. కోపెన్‌హాగన్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డానిష్ ప్రధాని మెట్ ఫ్రెడరిక్‌సన్ కూడా ఈ సమావేశంలో పాల్గన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్క్ రూబియోలతో డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ విదేశాంగ మంత్రులు బుధవారం జరగనున్న ఉన్నత స్థాయి చర్చలకు ముందు ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. గ్రీన్‌ల్యాండ్‌పై బెదిరింపులను తగ్గించడం, దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించడం ఈ చర్చల లక్ష్యమని పేర్కొన్నారు. ట్రంప్ బెదిరింపులు ,ఆర్థిక ఒత్తిడి లేదా సైన్యాన్ని ప్రయోగించడం ద్వారా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ యత్నిస్తున్న సంగతి తెలిసిందే. జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ వ్యాఖ్యలపై ట్రంప్ మరింత బెదిరింపులకు దిగారు. తరువాత వారికి పెద్ద సమస్యను సృష్టించగలదని హెచ్చరించారు. అది వాళ్ల సమస్యఅని అన్నారు. వారి సమస్యతో తాను విభేదిస్తున్నానని అన్నారు.

# మోడీ సంక్రాంతి, మాఘబిహు శుభాకాంక్షలు



న్యూఢిల్లీ,**జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**
ప్రధాని మోడీ ప్రజలకు మకరసంక్రాంతి, మాఘ బిహు మరియు పొంగల్ శుభాకాంక్షలు తెలిపారు. మకర సంక్రాంతి శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ.. భారతీయ సంస్కృతి –సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నువ్వులు, బెల్లం తీపితో నిండిన ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం,శ్రేయస్సు, విజయం నింపాలని కోరారు. సూర్యుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ప్రార్థించారు. అస్సాంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు నేడు మాఘ బిహు పండుగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పొంగల్ పర్వదినం సందర్భంగా తమిళనాడు ప్రజలకు కూడా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పండగ రైతులు, వారి కుటుంబాల జీవితాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఈ పండగ మనల్ని పోషించే వారికి కృతజ్ఞతలు తెలియజేయడం, తద్వారా మన సమాజాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజలు ఆత్మవిశ్వాసం, ఆశావాదాన్ని కలిగివుండాలని పేర్కొన్నారు. ఈసంవత్సరం ప్రజలందరికీ శ్రేయస్సు, సానుకూలత మరియు మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని తెలిపారు.

# ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నా: జగన్

## ఇది పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడి అని వ్యాఖ్య

**జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలో ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్‌ను వైసీసీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. ఈ చర్య పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. పండుగ సమయంలో అర్ధరాత్రి పూట ఇళ్ల తలుపులు బద్దలుకొట్టి, ఎలాంటి చట్టపరమైన ప్రక్రియను పాటించకుండా, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా జర్నలిస్టులను అరెస్ట్ చేయడం అత్యంత దారుణమని మండిపడ్డారు. ఇది ప్రభుత్వ నిరంకుశ ధోరణికి స్పష్టమైన నిదర్శనమని జగన్ వ్యాఖ్యానించారు.
ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ, "జర్నలిస్టులు నేరస్తులు కాదు, ఉగ్రవాదులు అంతకన్నా కాదు. అయినా వారి పట్ల



ఇంత కఠినంగా వ్యవహరించడం సరికాదు. ఇలాంటి చర్యల వల్ల వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన మానసిక వేదనకు గురవుతారు. అంతేకాకుండా, మీడియా వర్గాలలో భయాందోళనకర వాతావరణం నెలకొంటుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా ఉందని విమర్శించారు.
ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోవాలని జగన్ హితవు పలికారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించాలని, చట్టబద్ధమైన పాలనను కొనసాగించాలని, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించాలని జగన్ గట్టిగా డిమాండ్ చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని, కానీ చట్టాన్ని అమలు చేసే విధానంలో హుందాతనం, పారదర్శకత ఉండాలని సూచించారు. జర్నలిస్టుల హక్కులను కాలరాయడం ద్వారా ప్రజాస్వామ్యానికి నష్టం కలిగించవద్దని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# విభిన్నంగా లెఫ్ట్ పార్టీల భోగి

## భోగిమంటల్లో లేబర్ కోడ్స్ తగులబెట్టిన నేతలు

విజయవాడ,**జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**
లెఫ్ట్ పార్టీ నేతలు విభిన్నంగా భోగి మంటలు వేశారు. కార్మికులకు నష్టం చేకూర్చేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను తక్షణం రద్దు చేయాలంటూ సిపిఎం రాష్ట్ర కమిటీ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘాలు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. కార్మికులకు నష్టం చేకూర్చే కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ ప్రతులను భోగి మంటల్లో దగ్ధం చేస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.



ప్రజా రిపబ్లిక్



# సంక్రాంతి రైతుల పండుగ - తాతిరెడ్డి తులసి రెడ్డి

## పెద్దదేవళాపురంలో రాష్ట్ర స్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలు ప్రారంభం





**బండి ఆత్మకూర్, జనవరి 14 (రిపబ్లిక్ న్యూస్ ) ; -** సంక్రాంతి పండుగ అంటే రైతుల పండుగ, ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఇంటికి చేరడం వల్ల కొత్త ధాన్యంతో ప్రజలు గ్రామాల్లో సుఖ సంతోషాలతో జరుపుకునే పండుగ సంక్రాంతి అని ప్రముఖ న్యాయవాది, మార్క్ ఫైడ్ రాష్ట్ర డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాతిరెడ్డి తులసి రెడ్డి అన్నారు.ఇంటికి వచ్చిన బంధువులు, ఆడపిల్లలతో సంతోషంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని కొనియాడారు. సంక్రాంతి పండుగ గొప్పదనం, ఆచార సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా సంక్రాంతి సంబరాలు రైతుల సంబరాలుగా ప్రతి గ్రామంలో జరుపుకోవాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా మండలంలోని పెద్దదేవలాపురం గ్రామంలో వరదరాజస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల చైర్మెన్ జయదేవ దత్త, ఆయన తండ్రి విష్ణుశర్మల ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర స్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్, ప్రముఖ న్యాయవాది తులసి రెడ్డి,టీడీపి మండల కన్వీనర్ ముమ్మడి నాగ కృష్ణ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు తాటికొండ బుగ్గ రాముడులు ముఖ్య అతిథులుగా పాల్గొని బల ప్రదర్శన పోటీలను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలలో శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరారు. ఎద్దుల బల ప్రదర్శన పోటీలు నిర్వహించడం వల్ల రైతుల్లో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఎద్దుల బలప్రదర్శన పోటీలను పందేలుగా చూడవద్దని రైతు సంబరాలుగా మాత్రమే ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు.

**ఎద్దుల బలప్రదర్శన పోటీల్లో విజేతలు**

సీనియర్ విభాగంలో ఎద్దుల బలప్రదర్శన పోటీలో నిర్వహించగా విజేతలుగా నిలిచిన ఎద్దుల యజమానులకు గ్రామ కమిటీ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతిని పొద్దుటూరు గ్రామానికి చెందిన ఎంవీఎస్ఆర్ బుల్స్ 2005 అడుగుల దూరములాగి మొదటి బహుమతి దక్కించుకోవడం జరిగింది. ద్వితీయ బహుమతి కట్టుబడి రోలీ మేడంబుల్స్ 2000 అడుగులు లాగి ద్వితీయ బహుమతిని దక్కించుకోవడం జరిగింది. తృతీయ బహుమతి ఎంవీఎస్ఆర్ బుల్స్ పొద్దుటూరు గ్రామానికి చెందిన రిజ్వాన బుల్స్ 1776 ఫీట్స్ లాగి దక్కించుకోవడం జరిగింది. ఎల్ ఎన్ ఎస్ లక్కు సాయి సాత్విక్ అగ్రహారం వేస్తారు పేట మండలం వారి బుల్స్ 175 అడుగులు లాగి దక్కించుకోవడం జరిగిందని విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని నిర్వహణ కమిటీ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ నాయక్, మలిరెడ్డి భాస్కర్ రెడ్డి, మైనార్టీ నాయకులు జాకీర్ ఖాన్ గ్రామ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన టిడిపి యువ నాయకుడు పి.హుసేన్ భాష



**పాములపాడు జనవరి 14 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో టిడిపి యువ నాయకుడు ు సమాజ సేవకుడు పి.హుసేన్ భాష ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ పెద్దలతో కలిసి ముత్యాల ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు ు సమాజ సేవకుడు పి.హుసేన్ భాష మాట్లాడుతూ గ్రామంలో రాజకీయాలకతీతంగా, కుల మతాలకతీతంగా, మతసామరస్యంతో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ భాయ్ - భాయ్ అని కలిసి వెలిసి ఉండడానికి నేను అన్ని మతాల పండుగల కార్యక్రమాలకు తన వంతు సహకారాన్ని అందిస్తున్నానని అన్నారు. గ్రామంలో 14 మంది మహిళలు ఈ పోటీలో పాల్గొన్నారు. ముత్యాల ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన లభించిందన్నారు. గ్రామంలో నుంచి మహిళలు మధ్యాహ్నం 03 గంటలకే పోటీలు జరిగే దేవాలయం ప్రాంగణానికి పెద్దసంఖ్యలో మహిళలు చేరుకున్నారు. మధ్యాహ్నం 03 గంటలకు ప్రారంభమైన పోటీలు మధ్యాహ్నం 6.30 గంటల వరకు కొనసాగాయన్నారు. కొందరు మహిళలు ఆలస్యంగా పోటీలకు హాజరైనప్పటికీ అందమైన ముగ్గులు వేయడం జరిగింది. ప్రతి ముగ్గూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని, ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసేందుకు న్యాయ నిర్ణేతలు తీవ్ర కసరత్తు చేయాల్సి వచ్చిందన్నారు. సంక్రాంతి పండుగ శోభ అడుగడుగునా తాండవించిందన్నారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన శివమ్మ, విజయమ్మ, లావణ్య, స్పందన, సారిక, తదితర విజయతలకు సమాజ సేవకుడు పి.హుసేన్ భాష, గ్రామ పెద్దలతో కలిసి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వి.రామస్వామి, మాజీ సర్పంచ్ రామసుబ్బయ్య, నారాయణ రెడ్డి, టిడిపి యువ నాయకులు పి.హుసేన్ భాష , బీజేపీ మండల అధ్యక్షులు రాయపాటి.మురళి మోహన్, ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ వేణుగోపాల్, పెద్దబి గౌడ్ , బుడ్డన్న గౌడ్, మల్లికార్జున, గ్రామ టెంపుల్ యూత్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉత్సవాల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు







**మహానంది, జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్):** సంక్రాంతి ఉత్సవాల పేరుతో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. గాజులపల్లె, నందిపల్లె తదితర గ్రామాల పరిధిలో బుధవారం డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా పేకాట స్థావరాలు నిర్వహించడం, కోడిపందాలు ఏర్పాటు చేయడం లాంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. డ్రోన్ కెమెరాతో నల్లమల పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా పరిశీలించారు.

# గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలు

**విజేతగా నిలిచిన లెజెండ్స్ జట్టు,రన్నర్స్ కప్ అందుకున్న వారియర్స్ జట్టు**

**బహుమతి ప్రదానం చేసిన డాక్టర్ రవి కృష్ణ, మౌలాలి రెడ్డి -ఉపాధ్యాయుల లో ఉత్సాహం నింపడానికి పోటీల నిర్వహణ: షావలి రెడ్డి**





**నంద్యాల బ్యూరో, జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్):** శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్,శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బృందానికి గత రెండు రోజులుగా శ్రీ గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిసాయి.బహుమతి ప్రదానోత్సవానికి నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి, రాఘవరెడ్డి అతిధులుగా పాల్గొని విజేత జట్టుకు,రన్నర్స్ జట్టుకు,వ్యక్తిగత ప్రతిభ చూపిన క్రీడాకారులకు ట్రోఫీలు,జట్టు సభ్యులకు పతకాలు అందజేసి అభినందించారు.లెజెండ్స్,వారియర్స్ పేర్లతో రెండు జట్లుగా ఏర్పడి ఐదు క్రికెట్ లీగ్ మ్యాచ్ లు నిర్వహించగా,మూడు మ్యాచ్ లలో విజేతగా నిలిచిన లెజెండ్స్ జట్టు గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ట్రోఫీ కైవసం చేసుకున్నారు. ఆ కెప్టెన్ షేక్షావలి రెడ్డి జట్టు సభ్యులతో కలిసి ట్రోఫీని అందుకున్నారు. వారియర్స్ కెప్టెన్ సుబ్బారావు, జట్టు సభ్యులతో కలిసి రన్నర్స్ ట్రోఫీ అందుకున్నారు.వ్యక్తిగత ప్రతిభకు మ్యాన్ అఫ్ ది సిరీస్ రాజు, బెస్ట్ బ్యాట్స్ మన్ గా షాహిన్ షా, బెస్ట్ బౌలర్ గా అనిల్ ట్రోఫీలు,నగదు బహుమతులు అందుకున్నారు.భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయుల కోసం సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీ గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి అంపైర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ అంటే ప్రజల ఐక్యత

**-- మంత్రి ఫరూక్..! - ప్రతి కుటుంబ సంతోషమే ప్రభుత్వ లక్ష్యం..!**

**.. రైతులు,రైతు కూలీలు కులమతాలకు అతీతంగా సంక్రాంతి పండుగను**

**-ఆనందంగా జరుపుకోవాలి..మంత్రి ఫరూక్..!**



**నంద్యాల జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ రాష్ట్ర మరియు నంద్యాల జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగ ప్రతి ఇంటికి సుఖసంతోషాలు,భోగభాగ్యాలు,శాంతిని తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ రాష్ట్ర ప్రజలకు గట్టి సందేశం ఇచ్చారు.“పండుగ అంటే కొద్దిమందికి కాదు.. సంక్రాంతి ఆనందం ప్రతి ఇంటి గడప దాటాలి. మైనార్టీలు,బడుగు వర్గాలు,పేదలు సహా రాష్ట్రంలోని ప్రతి కుటుంబం గౌరవంగా,ధైర్యంగా, ఆనందంగా జీవించేలా పాలన కొనసాగుతోంది” అని స్పష్టం చేశారు.తెలుగు సంస్కృతి,సంప్రదాయాలు రాష్ట్ర ఐక్యతకు పునాది అని మంత్రి పేర్కొన్నారు.పండుగల సమయంలో సామాజిక సమానత్వం మరింత బలపడాలని అన్నారు.ప్రజల హక్కుల పరిరక్షణ,న్యాయం అందరికీ సమానంగా అందాలన్నదే తన శాఖ లక్ష్యమని తెలిపారు.“న్యాయం,సంక్షేమం మాటల్లో కాదు..పనుల్లో కనిపించాలి.అదే మా ప్రభుత్వ పాలన తత్వం” అంటూ మంత్రి ఫరూక్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.నంద్యాల జిల్లా ప్రజలు సంక్రాంతి పండుగను శాంతియుతంగా,ఐక్యతతో, ఆనందోత్సవంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సంక్రాంతి రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# పత్రికలే శక్తివంతమైన సమాచార మాధ్యమాలు





**మహానంది, జనవరి 14, (రిపబ్లిక్ న్యూస్)**

పత్రిక సమాజంలో ఒక శక్తివంతమైన సమాచార మాధ్యమంగా పనిచేస్తుందని. ప్రజల సమస్యలను, ఆశయాలను, అవసరాలను ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక కీలక పాత్ర పోషిస్తుందని మహానంది ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి, శ్రీ గంగా గౌరీ సమేత మరకత లింగేశ్వర స్వామి మరియు నవగ్రహ దేవాలయాల వ్యవస్థాపకులు కనుమర్లపూడి మస్తాన్ రావు అన్నారు. ప్రజా రిపబ్లిక్ మహానంది మండల రిపోర్టర్ భవనాశి సోమశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రజా రిపబ్లిక్ దినపత్రిక ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రజాదరణ పొందిందన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తీసుకునే విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి తెలియజేయడంలో పత్రిక వారధిగా నిలుస్తుందని చెప్పారు. గ్రామస్థాయి సమస్యల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి అంశాల వరకు ప్రజల గళాన్ని పత్రిక బలంగా వినిపిస్తుందన్నారు. నిర్లక్ష్యానికి గురైన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంలో పత్రిక ప్రభావవంతమైన పాత్రను పోషిస్తుందని చెప్పారు. విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని, వాటి వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించడం ద్వారా అపోహలను తొలగిస్తుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంగా పత్రిక వ్యవహరిస్తుంది అని వివరించారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com